ప్రజాశక్తి

Vol. 5, no. 22

(Nov. 29, 1944)

బెజవాడ, 1944

Record no. 683

Prajāśakti

Vol. 5, no. 22

(Nov. 29, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No. M. 4486 0-2-0

ప్రజాశక్తి

సంపుటి 5 బుధవారం 29-11-44 సంచిక 22

★ సంపాదకీయం

ఆంధ్ర విశ్వ విద్యాలయం - రాయలసీమ

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటు నవంబరు 17తేదీ సమావేశంలో, అనంతపురం, బళ్ళారి, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలను మద్రాసు విశ్వవిద్యాలయం నుండి విడదీసి, ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రిందికి తేవాలని తీర్మానించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ప్రతాపగిరి వెంకట సుబ్బారావుగారు, బలపరచిన జలీలుగారు ఇద్దరున్నూ బళ్ళారిజిల్లా వాస్తవ్యులవడం ముదావహం.

ఈ 5 జిల్లాలు మద్రాసు విశ్వవిద్యాలయం క్రిందికి ఎలా వెళ్ళాయి? ఆంధ్రులు తమకు ప్రత్యేకవిశ్వవిద్యాలయం కావాలని ఎంతో ఆందోళన చేసినమీదట, పానగల్లురాజాగారి ప్రధానమంత్రిత్వంలో మద్రాసుప్రభుత్వం ఆంధ్ర విశ్వవిద్యాలయస్థాపనకు అంగీకరించకతప్పింది గాదు. ఆంధ్రదేశంలో ఇతర రాష్ట్రాలవలె మద్రాసు, బొంబాయి, కలకత్తాలవంటి పెద్ద కేంద్రపట్టణాలు లేకపోవడం ఆంధ్రుల దురదృష్టం. ప్రత్యేక విశ్వవిద్యాలయం రాగానే, మా పట్టణంలో పెట్టాలంటే మా పట్టణంలో పెట్టాలని బెజవాడ, అనంతపురం, రాజమంత్రి వారు వెనగులాడారు చక్కని రహదారి సౌకర్యాలుకలిగి, ఆంధ్రదేశానికి కేంద్రంగా ఉన్న బెజవాడలో పెట్టడానికి అందరూ నిర్ణయానికి రాలేకపోయారు. అందువల్ల యూనివర్సిటీని, మద్రాసు గవర్నరు ఈ అవకాశం వినియోగించుకొని, ఆంధ్ర దేశానికి ఒక మూలనున్న విశాఖపట్టణానికి తరలించారు. రాయలసీమ జిల్లాలకు విశాఖపట్టణం కన్న మద్రాసు దగ్గరకావడంవల్ల, కొందరు రాయలసీమను మద్రాసు యూనివర్సిటీ క్రిందకు చేర్చమని ఆందోళన చేశారు. మద్రాసు ప్రభుత్వం ఈ అవకాశం చూచుకొని, రాయలసీమను మద్రాసు యూనివర్సిటీలో చేర్చి, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వుటిటిదోషం కొట్టించింది.

ఈ మధ్య ఆంధ్రమహాసభ రాయబారవర్గంవారు రాయలసీమను ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రిందికి తెమ్మని కోరగా, రాయలసీమవారు అందుకు అంగీకరించకట గదా? అని గవర్నరుగారు అన్నారు.

ఆంధ్రదేశంలో మొత్తం 3 కోట్లమంది ఆంధ్రులం ఉన్నాం. జనసంఖ్యలో యితర రాష్ట్రాలతో పోల్చిచూస్తే, మూడవస్థానం అలంకరిస్తున్నాం. ఆంధ్రజాతి ఐక్యకంఠంతో ఆంధ్ర సెనేట్‌వారి తీర్మానాన్ని బలపరిస్తే, అడ్డగలిగే ధీరులెవరు-టారు? రాయలసీమ అర్థికాభివృద్ధికి కావలసినన్ని అవకాశా లున్నాయి. అక్కడొక ఇంజనీరింగ్ కళాశాల, విశాఖపట్నంలో నావికా కళాశాల, గుంటూరువంటి పట్నంలో మెడికల్ కళాశాల — ఈవిధంగా వివిధశాఖలకు సంబంధించిన కళాశాలలను వివిధకేంద్రాలలో స్థాపిస్తే, అన్నిజిల్లాల వారికి సంతృప్తిని కలిగించడమే కాకుండా, ఆంధ్రుల సర్వతోముఖ వికాసానికి అవకాశం కలుగుతుంది.

ముస్లింలీగ్ గొప్ప ప్రజాస్వామ్య శక్తిగా వృద్ధిపొందుతోంది

— కంభంపాటి సత్యనారాయణ

[ముస్లింలీగ్ అంటే, పదికోట్లమంది ముస్లిం వితరణశీలుల కూటమి; ప్రజాస్వామ్య పోకడలేవీ అందులో లేవు; సామ్రాజ్య వ్యతిరేకసంస్థ అసలేకాదు; పాకిస్తాన్‌లో మతకలహా, భారతస్వాతంత్ర్య పోరాటాన్ని అది అడ్డుతోంది — అనే అభిప్రాయం చాలమందిలో ఉంది. ఇప్పుడున్న లీగ్ నాయకత్వానికి ప్రత [illegible] యంగా, ముస్లిం మజిలీలవంటి వారెవ[illegible] "ఎక్తే ఐక్యత సులభంగా సిద్ధిస్తుందనేవారు కూడా లేకపో[illegible] ఆట్టివారు యీ వ్యాసాన్ని చదవవలసిందని కోరుతున్నాం.]

అక్టోబరు [illegible] తేదీని వంగరాష్ట్ర ముస్లింలీగ్ వర్కింగ్‌కమిటీ [illegible] గా ఒక ప్రణాళికను ఆమోదించి, సమగ్రమైన కా[illegible]ంతో ప్రజలఎదుట నిలబడింది. మొదటి పేరాలో [illegible] యాన్ని ఇలా ప్రకటించింది:

"సంపూర్ణ స్వా[illegible] మా జన్మహక్కు. అందులో యెట్టి మినహాం[illegible] మేం ఒప్పుకోము. కేవలంముస్లిం ప్రజల స్వాతం[illegible] కాదు మాకు కావలసింది. 40 కోట్ల మంది భారతీ[illegible] జన్మహక్కైన సంపూర్ణ స్వాతంత్ర్యం కొరకు మేం [illegible] తో పోరాడుతామని శపథం చేస్తున్నాం. మహాత్ము[illegible] కాని భారతీయులంతా మాకు సోదరులవంటి [illegible]. ఏ ప్రజాస్వామ్య సూత్రంమీద ఆధారపడి మేం స్వ[illegible] నిర్ణయ హక్కును కోరుతున్నామో, ఆ ప్రజాస్వామ్య [illegible] ని కనుగుణ్యంగా, మాతో కలిసి నివసించే అల్పసం[illegible] జాతులందరి కోర్కెలను గౌరవించి వారి హక్కు[illegible] రక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. అంతే కాదు. పాకిస్త[illegible] గంలో జాతి, మత విచక్షణలు లేకుండా ప్రజ[illegible] రిపాలన చేసుకుంటారని ప్రకటిస్తున్నాం.

[illegible] లీగ్ ప్రణాళిక

శాసనసభ[illegible] ప్రజాసామాన్యంలోను, యీ క్రింది కార్యక్రమం [illegible] ముస్లింలీగ్ ఎడతెగని ప్రచారం చేస్తుందని ఆ ప్రణా[illegible] కటిస్తోంది. వాక్, సభా, స్వాతంత్ర్యానికి ఎట్టి ఆటంక[illegible] కూడదు. పత్రికా స్వాతంత్ర్యాన్ని నిరోధించకూడదు [illegible] విచారణ లేకుండా ఎవరినీ జైళ్ళలో నిర్బంధించకూడదు [illegible] కీయ ఖైదీల సంఖ్యను తగ్గించాలి. యుద్ధకృషికి [illegible] కం కలిగించని వారినితప్ప, మిగి[illegible] వారందరినీ [illegible] చేయాలి. ప్రజలకూ, పరిపాలనా శాఖలకూ, మధ్య [illegible] సంబంధం ఉండాలి. ప్రభుత్వశాఖలన్నీ ప్రజలకు సే[illegible] విగా ఉండాలిగాని, అధికారంలో [illegible] గా ఉండకూడదు. ఉద్యోగుల లంచగొండితనాన్ని నిరు[illegible] చుటకు ప్రజాసహకారం తీసుకోవాలి.

స్వాతంత్ర్య [illegible] పోరాటంలో సత్వరవిజయసాధన కవసరమైన విధం[illegible] విద్యావిధానాన్ని మార్చాలి. పిల్లలకు ఉచితంగా [illegible] ప్రాథమికవిద్యగరపాలి. వయో[illegible] విద్యావ్యాప్తికి [illegible] అవకాశాలు కలుగజేయాలి. [illegible] పుస్తకాలు [illegible] భావాలను రేకెత్తించేవిగా ఉండాలి.

ఆంధ్రవిశ్వ[illegible] లయంస్థాపింపబడి షుమారు [illegible] వత్సరాలు అం[illegible] ఇంతవరకు "లా" కోర్సు [illegible] చదువుకోడానికి మద్రాసు వెళ్ళాల్సిన గతి [illegible]. ఇంజనీరింగు [illegible] టెక్నికలు కాలేజీలుపెట్టి, ఆం[illegible] తాన్ని ఉన్నత[illegible] కి తీసుకొనివెళ్ళలేము. ఇం[illegible] మాతృభాషలో [illegible] గరపడానికి పూనుకొనలేదు [illegible] ర్ఘనకొండలాం[illegible] చీనాంధ్ర కళాసంపత్తిని [illegible] మరుగుపడియు[illegible] ఆంధ్ర పురాతనౌన్నత్యాన్ని [illegible] తురులోకి తీసు[illegible] లేదు. కాబట్టి ఆంధ్ర విశ్వ[illegible] యం ఆంధ్రాభు[illegible] హానికి పురోగామిగా చేయ[illegible] బాధ్యత ఆంధ్రు[illegible] రిమీద ఉంది.

ఆంధ్రదేశ[illegible] — ముఖ్యంగా రాయలసీమ [illegible] కాలేజీల, హై[illegible] స్కూళ్ళ ఉపాధ్యాయులు, విద్యా[illegible], బార్‌అసోసియే[illegible] ఇతర అన్ని ప్రజాసంస్థలు [illegible] విశ్వవిద్యాలయ [illegible] టు తీర్మానాన్ని బలపరుస్తూ తీర్మానాలుచేసి, మద్ర[illegible] ప్రభుత్వానికి పంపుతారనిఆశిస్తున్నాం.

ఇప్పు[illegible] కాలేజీలలో ప్రభుత్వానికి ఊడిగం చేసే బానిసలు మాత్రమే ఎక్కువగా తయారౌతున్నారు. అట్టి విధానాన్ని నిర్మూలించి, వృత్తి విద్యలకు ప్రోత్సాహమియ్యాలి. అల్పసంఖ్యాకులైన మహమ్మదీయేతరులు తమ ప్రత్యేక సాంప్రదాయాల కనుగుణ్యమైన విద్యావిధానానికి అవకాశమివ్వాలి.

[illegible] జాబు జనాభాలో అరింట ఐయిదువంతులు వ్యవసాయంమీదే ఆధారపడి ఉండడంవల్ల, వ్యవసాయంమీద ఒ[illegible] డి యెక్కువై, పేదరికం హెచ్చిపోయింది. ఇది సామ్రాజ్యవాద విధానంయొక్క ప్రత్యక్ష ఫలితాలలో ఒకటి. అందువల్ల, పరిశ్రమల అభివృద్ధికి ఒక సమగ్రమైన ప్లాను ఉండాలి. ప్రధానమైన అన్ని పరిశ్రమలు, బ్యాంకులు, రవాణా సౌకర్యాలు, పబ్లిక్ యుటిలిటీ సర్వీసులు (పోస్టు, టెలిగ్రాఫ్, టెలిఫోన్, రైల్వేస్, ఆరోగ్యం వగైరాలు) ప్రభుత్వాధీనంలో ఉండాలి. పెట్టుబడిదారులలాభాలకుహద్దులు [illegible] యించాలి. గుత్తవ్యాపార సంస్థలను నిషేధించాలి. బ్రిటిష్ పరిశ్రమలకు ఎక్కువ లాభాలొచ్చేవిధంగా దేశంమీద [illegible] ద్దబడిన "ఇంపీరియల్ ప్రిఫరెన్సు" పద్ధతిని నిర్మూలించాలి. చేతి పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వాలి. వ్యవసాయంలో అవసరంలేని వారికి పరిశ్రమలలో పనికల్పించాలి.

కార్మిక - కర్షకులు

కార్మికుల రక్షణకు అంతర్జాతీయ కార్మిక సంస్థలో ఆమోదింపబడిన శాసనాలన్నీ భారత దేశానికి కూడా వర్తింపచేయాలి. పనిచేసే గంటల సంఖ్యను తగ్గించాలి. ప్రతి కార్మికునికి కనీస వేతనం ఉండాలి. యుద్ధకాలంలో ధరల పెరుగుదల కనుగుణ్యంగా అదనపు అలవెన్సులుండాలి. ఫ్యాక్టరీఆక్టువంటి ప్రభుత్వ చట్టాలను కఠినంగా అమలు జరపాలి. చక్కని గృహవసతి, ఆరోగ్యవసతి, ఉండాలి. ట్రేడ్‌యూనియన్లు యజమానులచే గుర్తింపబడాలి. కార్మికులకు సమ్మెచేసేహక్కు ఉండాలి. శక్తిసామర్థ్యాలుగల ప్రతివానికీ ప్రభుత్వం పనికల్పించాలి. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు చూపించాలి.

చిన్న జమీందార్ల, రైతుల, వ్యవసాయకూలీల శ్రేయస్సును గృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి కూడా ఒక ప్లానును అమలు జరపాలి. ఇప్పుడున్న వ్యవసాయ ఋణాలను పూర్తిగా మాపుజేసి, అగ్రికల్చరల్ క్రెడిట్‌బ్యాంక్‌ద్వారా ప్రభుత్వం తక్కువ వడ్డీలకు అప్పులివ్వాలి ఏవ్యక్తీ కొంత గరిష్ట హద్దును మించి భూమిని కలిగి యుండకూడదు; కొంత కనిష్ట హద్దును మించి భూమిని అమ్మకూడదు, పన్నుభారాన్ని, ఇన్‌కంటాక్సు మాదిరిగా క్రమాభివృద్ధి సూత్రాన్ననుసరించి విధించాలి. ప్రభుత్వం బంజరులన్నీ ఉచితంగా బీదరైతులకు, వ్యవసాయకూలీలకు పంచిపెట్టాలి. వ్యవసాయకూలీల పిల్లలకు చదువు సౌకర్యాలు, స్త్రీలకు ప్రసూతిసౌకర్యాలు, కల్పించాలి. నివాసయోగ్యమైన యిండ్లు కట్టించాలి. వెట్టిచాకిరి ఉండకూడదు. యుద్ధానంతరం సైనికులు ఎవరి గ్రామాలకు వారు తిరిగి వచ్చాక, సమిష్టి వ్యవసాయక్షేత్రాలలో వారికి పని కల్పించి, వారి నైపుణ్యాన్ని జాతీయ సంపదకు ఉపయోగించుకోవాలి. నిరంకుశ విధానంవల్ల అణచబడ్డ గ్రామీణ సంస్కృతిని ప్రభుత్వం పోషించి కాపాడాలి. యుద్ధకాలంలో అందరికీ ధరల పెరుగుదల కనుగుణ్యంగా అధిక ధరల అలవెన్సులు ఇవ్వాలి. విలువ వ్యాపారాన్ని, అధికలాభాలను, అరికట్టుటకు కఠినచర్యలు తీసుకోవాలి. ప్రజా ప్రతినిధులతో గూడిన సంఘాలకు పూర్తి అధికారమిచ్చి, వారి సహాయంతో (మిగతా 8వ పేజీలో)

ఇది నిర్మాణకార్యక్రమమా? సహాయనిరాకరణమా?

కాంగ్రెసు - లీగుల కలిసి జాతీయ ప్రభుత్వాన్ని సాధించలేక పోయినందుకు ప్రపంచ ప్రజలముందు మనమెంతో సిగ్గుపడాలి. పోనీ విఫలమయ్యాం. కనీసం కలిసి ప్రజాసేవయినా చేస్తుంటే, కలిసే అవకాశాలు స్పష్టపడాయని ఆశించవచ్చు. ఏదీ? ఆహార సమస్యతో సహా అన్నిటికీ సహాయ నిరాకరణమే అర్థమవ్వి మార్పుతోంది. ఇక మనం సాగించే నిర్మాణమేముంది? కార్యక్రమమేముంది? శ్రీయుత కాశీశ్వరరావు ప్రభృతులు ఇటీవలనే ఒక ప్రకటన గావించారు. ప్రస్తుతానికి సత్యాగ్రహోద్యమం విరమించారట! సహాయనిరాకరణ మాత్రం సాగుతుందట! సత్యాగ్రహోద్యమం ఎప్పుడు, ఎవరు ప్రారంభించారో, ఎప్పుడు ఎవరు విరమించారో వారికే తెలియాలి! సహాయనిరాకరణ మాత్రం అమల్లోవుంది. ఆచరణలో దాని పాత్ర ఏమిటో పరిశీలిద్దాం.

1919—20 లో సహాయ నిరాకరణ స్వాతంత్ర్య జ్వాలను రగిల్చింది. నిరంకుశంగా నిర్తనంచేసే ప్రభుత్వంమీద సహాయ నిరాకరణం. ప్రభుత్వాన్ని వంచడానికి, ప్రజలను కూడగట్టడానికి సహాయనిరాకరణం. అంతేగాని ప్రజలతో గాథ, ప్రజలను నిరసనపరిచే సహాయనిరాకరణం ప్రభుత్వ జులుమును బలపరుస్తుంది. ప్రభుత్వం గత్యంతరంలేక ప్రజలకు చేసే మంచికార్యాలపైగాదు మన సహాయ నిరాకరణ. ఎలకమీద కోపంతో యింటికి చిచ్చు పెట్టుకోము. ప్రభుత్వంమీద కోపంతో అన్నార్తులైన ప్రజలు ప్రాణాలు గోలుకుంటే చూస్తూ ఊరుకోలేము. నేడు, 1919 లో, మన సహాయనిరాకరణ వినాదం మన జాతిని నిస్సహాయత నిస్పృహల్లో ముంచుతుంది. జాతీయప్రభుత్వం ఉంటేగాని ఆహార సమస్య సంపూర్ణంగా పరిష్కారంగాని మాట నిజమే! మనమంతా దీన్ని అంగీకరించుతాం. అందుకని అంటే పంచలేక పడి మాన్నాలు. లేకపోతే వస్తు అంటామా? జాతీయప్రభుత్వం క్రింద పూర్తి పరిష్కారమవుతుంది. ఆమాట ఎవరూ కాదనరు. జాతి నిర్వీర్యం గానుండాతీవించిఉండాలిగదా. జాతిని సమీకరించడానికి, జాతీయప్రభుత్వం సాధించడానికి? ఎప్పుడో మన చేతుల్లోకి అధికారం వస్తే అప్పుడు ఆలోచిస్తామంటే కాలేకడువు అగుతుందా? మన సహాయనిరాకరణం నిరంకుశ ప్రభుత్వాన్ని నిరసవర్చాలి. అంతేగాని ప్రజల ప్రాణాలపై బాణంగా పారగూడదు. కాని నేటి మన కాంగ్రెసు పెద్దల సహాయనిరాకరణ వినాదం, మనజాతిని నిస్సహాయత అనే ఊబిలో దింపుతుంది. నేడు అది యదార్థపరిస్థితులకు విరుద్ధం. భారత జీవితానికే విరుద్ధం. ప్రజాఐక్యతను విచ్ఛిన్నం చేస్తుంది. స్వాతంత్ర్యపోరాటాన్ని బలహీన పరుస్తుంది. కాంగ్రెసును దెబ్బగొడుతుంది.

దొంగమార్కెటును అరికట్టాలి. నిర్మాణ కార్యక్రమానికి పూనుకొన్న కాంగ్రెసు సేవకులు ఏం చేయాలి? ఎవరు దొంగమార్కెటు వ్యాపారం చేస్తున్నారో తెలుసుకోవాలి. వసికిరాదని వారిని ప్రతిఘటించాలి. ప్రజల రక్తం త్రాగే దొంగవ్యాపారి అంతటితో మానతాడా? ప్రజల్లో ఆందోళన చేయాలి. ఉన్న దాటు సరుకును బజారులో పెట్టించాలి. వాళ్ళు టలాయించి సరుకు దాటవేయబూస్తే, పోలీసు రిపోర్టుచేసి అటకట్టించాలి. అయ్యో! అట్లయితే ప్రభుత్వంతో సహకార మవుతుందని అంటే, దొంగ మార్కెటు పోనీ బహిరంగ ప్రచారంతోనే అరికట్టగలమంటారు. అప్పుడు కదా ను బహిరంగపరిస్తేనే ప్రభుత్వానికి ఖబరు యిచ్చినట్లవుతుందిగా! దొంగమార్కెటుదారును ఆరికట్టి, ప్రజలను సేవచేయాలంటే ఆ దొంగలను బహిరంగా బెట్టాలి.

నిర్మాణ కార్యక్రమంలో రైతులకు సేవ చేయాలన్నారు. కార్యక్రమం తీవ్రతనాల్లో ఆచరణలోకి వస్తేగాని, దాని మంచి చెడ్డలు బయటపడవు. గ్రామాల్లోని ధాన్య సేకరణ ఉద్యోగులవస్తారు. ధాన్యం కమాండీరింగ్ ప్రారంభిస్తారు. కాంగ్రెసు సేవకు లప్పుడేమిచేయాలి? అయా రైతుల, కూలీల అవసరాలకు తగుమాత్రం మిగిల్చి తక్కినది ప్రభుత్వమే తీసికొని పొమ్మనిచెప్పాలి. అలా చెబితే, సహాయనిరాకరణ సిద్ధాంతం చెడిపోతుందని ఆ విషయంలో నా తోడ్పాటు లేదంటారా? అయితే, రైతులను పర్మిటింగు ఆఫీసరు చేతుల్లోవదలి, వివక్షా రహితమైన ధాన్యసేకరణకు గురిచేయవలసి వస్తుంది. అంతేగాదు. ఆ గ్రామంలో మిగులుధాన్యాన్ని కరువు ప్రాంతాలకు, పట్టణాలకు ఎగుమతి చేయాలి. అదావ్యత ప్రజాసేవకులెవరిగానా దిసలోని పట్టణ ప్రజలకు బియ్యం కరువుచ్చింది. కాకి మున్నగు రవాణా సౌకర్యాలకు ఆలస్యమవుతుంది. ధాన్యం సేకరించిన గ్రామంలో రైతులను బాయుగకు ఎగుమతి సహాయమడుగుతారు పర్మిటింగ్ ఆఫీసరు. ప్రజాసేవకుడు అందుకు తోడ్పడాలా? ప్రభుత్వానికి సహాయమవుతుందేమో నని మీనమేషాలు లెక్కించుకుంటూ పట్టణ ప్రజలను వస్తుల్లం చాలా?

అనేక పట్టణాల్లో ప్రజావత్తిడివల్లంగా, ప్రభుత్వం రేషనింగును అమలుపర్చింది. ఈ పేటలోను పట్టణ కాంగ్రెసు వర్కర్లంతా రేషను కార్డు తెచ్చుకోవాలి. తాము తెచ్చుకొంటే అంతటితో సరిపోదు! వేల ప్రజానీకాన్నంతా అప్లికేషనులు వ్రాసి పెట్టాలి. రేషను షాపువద్ద కుంపుగూడి తొక్కిసలాడుతుంటే, వెళ్ళి వాలంటీరు పనిచేసి పద్ధాలి. అంతేగాని, వారిని పోలీసులాఠీకి వదలి పెట్టము గదా! ఇంకా రోజు రోజు అనేక సమస్యలు. పట్టణంలోకి కొత్తగా వచ్చేవారికి, కార్డులు వారచేసికొన్న వారికి, ఎన్నోవిధాల తోడ్పడాలి. ప్రభుత్వ స్కీమును బలపర్చినవుతుందని, పనంతామానివేస్తే, మనం చేసే నిర్మాణ కార్యక్రమం ఏముంది?

అనేక కరువు ప్రాంతాల్లో నిరుద్యోగులకు పనులు కల్పించడానికి ప్రభుత్వం కరువు క్యాంపులు పెట్టింది. ఎందుకు పెట్టింది? ఉద్దేశ్యమేమిటి? అని మనం రంధ్రాన్వేషణతో కాలంగడపము. నిజమైన ప్రజాసేవకుడు ఆ ప్రాంతాలలో ప్రచారంచేసి, కరువు క్యాంపులకు పంపాలి. ఆ క్యాంపులో పనిచేసే వారికి కూలి నాలి సరిగ ముట్టునట్లు పాటుపడాలి. కరువు పనులు గూడ తాత్కాలిక నివారణకు మాత్రమే గాక, శాశ్వతంగా ఉపయోగించే ప్రాజెక్టులను నిర్మించమని ప్రభుత్వంపై వత్తిడిచేయాలి. ఇంకా స్పష్టమైన సంఘటన తీసికొందాం. అనేక ప్రాంతాల్లో కలరా, మశూచికం మొదలగు అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. టీకాలువేస్తానని టీకాల ఇన్‌స్పెక్టరు వస్తాడు టీకాలంటే తెలియనివారు, భయపడిపారిపోయేవారు ఏహోపనుల చూచుకొంటూ అశ్రద్ధచేసేవారు, అనేకమంది అమాయక ప్రజలుంటారు. వారందరికి నచ్చ చెప్పి, టీకాలు వేయించాలా? ప్రభుత్వంతో సహకారమని ఆ మహామారికి తోడ్పడాలా?

ఆచరణలో పనికి రాని కార్యక్రమాలు ఎన్నయితేనేమి ప్రయోజనం? పైగా "కమ్యూనిస్టులు ప్రభుత్వానికి తోడ్పడుతున్నారు. కాంగ్రెసు ప్రభుత్వంతో సహాయ నిరాకరణం చేస్తోంది", అంటూ కాంగ్రెసునుండి కమ్యూనిస్టులను బహిష్కరించడం! ఈ కొలతబద్దనే అమల్లో పెడితే, బెంగాలు కరువు నివారణకు పనిచేస్తున్న డాక్టరు బి. సి. రాయ్, కిరణశంకరరాయిగారలకు, బీహారు కరువు నివారణకు పనిచేస్తున్న శ్రీయుత అనుగ్రహ నారాయణసింహాగారికి, కాంగ్రెసులో చోటుండదు! దేశభక్తులంతా వాస్తవిక పరిస్థితులను గుర్తించి, ఆచరణసాధ్యంగాని, అర్థంలేని ఆంక్షలను ఎత్తివేయమని విజ్ఞప్తిచేస్తున్నాను.

— యం. బసవపున్నయ్య

త్వరలో వస్తుంది!

కమ్యూనిస్టులు - కాంగ్రెసు

రచయిత: పి. సి. జోషి

ప్రజాశక్తి కార్యాలయం, బెజవాడ

కంచు కాగడా

'వారిజాక్షులందు వైవాహికములందు
ప్రాణవిత్తమానభంగమందు
బొంకవచ్చు........'

అన్నాడు శుక్రమహర్షి. 'రాజకీయ శత్రుల సాధించుటందు' అని దాని కొత్త ...న్న సవరణ ప్రతిపాదించారు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ (రిజిష్టర్డు) అధ్యక్షులు. అది ...క్రగీవంగా ప్యాసయింది కమ్యూనిస్టు వ్యతిరేక సమావేశంలో. ఆ బిగువున రాయలసీమ ...పర్యటనకు బయలుదేరారు. ప్రచారంలో ఒకే ... "తీము!" కమ్యూనిస్టులపై వచ్చి అబ...: కమ్యూనిస్టులు పనినేసే ప్రచారంగాల ...క్యకమం తీసికొని, దాన్ని విమర్శించినా, ...రేకించినా, అందం చందం, కాని ఆ పాపా... దుకు పోతారు? అట్లా అయితే, కరువు ...లో మ్రగ్గిన రాయలసీమ ప్రజలకు ...మ్యూనిస్టులు చేసిన సేవ తెలుసుగా ...లసీమ ప్రజలవద్ద ఆ పప్పులేమీ ఉడక ... సీదాగా అబద్ధాలే లంకించుకున్నారు. ... హద్దూపద్దూ ఏముంటుంది? బాహా... "ములుకోల" పంథానే అవి వచ్చాయి. ...మ్యూనిస్టులు "ఆగస్టు విప్లవం"లో కాంగ్రెసు ...న్ని గవర్నమెంటుకు పట్టిచ్చారట! ...లపై కూలీలను రెచ్చగొడుతారట! ...ల ధాన్యాన్ని బస్తీవాళ్ళకు ధారపోయ...యన్నారట! ఇంకా ఏమేమిటో దానికి ...రేకులు. దీనికి వ్యతిరేకులు, అంటూ ... అయినా, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారా...కారం చాలదని కాబోలు! కమ్మకులా... నాన్ని కాస్త వినియోగించుకోవాలను...న్నరు. కృష్ణా, గుంటూరుజిల్లాలలో కమ్మ...రైతులను బజారుకెక్కించి, అవినీతిలో ... చేస్తున్నారట! సత్యం - అహింస - ...ంతాలతో విరాజిల్లే జాతీయ కాంగ్రెసు సాంప్రదాయాలు గల్గిన గొర్రెపాటి వారి తోటలో ఈ గొబ్బిముళ్ళు ఎలా మొలిచాయి? అవునులే! చెట్టుచెడితే కుక్కమూతిపిందెలు! సహవాసదోషం! ఉన్నవి, లేనివి, కలిపి పట్టి బూతులుగిని, అవి కమ్యూనిస్టు నన్యక్షలర్లవి ఉదహరిస్తూ, ప్రకటనలుచేసే ప్రబుద్ధుడు - అదేదో వర్మ - ఆయన సహధ్యాయిత్వం తీరికేపోతుందా? కృష్ణా, గుంటూరు జిల్లాలలో కొన్ని వందలగ్రామాల్లో వేల కమ్యూనిస్టు కుటుంబాలు ఉన్నాయి. అక్కడికొచ్చి ఆ ప్రజలముందు, కమ్యూనిస్టుల నీతి నియమాయి, ఆదర్శాలు ఏమో కలిపిస్తే, అంతా తెలిసివస్తుంది. అంతేగాని, అమాయక ప్రజలవద్ద ఆవాకులు, చవాకులు పేంపాయిదా?

అబద్ధాలుకూడా అలవాటేసుమా!

"పాడగా పాడగా నగు పాటగాడు" అన్నట్టు, ఆడగా ఆడగా అబద్ధాలు గూడ అలవాటైపోతాయి! మరి కాకపోతే, ఎకరం మాగాణికి సంవత్సరాదాయం రు 200 లు. ఖర్చు రు 231 లు. అన్న ప్రకటనలో అర్థమేముంది? ఎకరం మాగాణికి 100 రూపాయల ఎరువా? మెట్టపంటలు (జొన్నవగైరా) ఎకరానికి ఖర్చులు రు 32 లు. ఆదాయం రు 13 లు! వహవ్వా! ఇవి లెక్కలేనా! దున్నక వేస్తే కొయ్యక పండని తలకుమాసిన రకం వ్యవసాయాన్ని ఉదాహరణగా తీసికొని, రాయలసీమ వ్యవసాయమంతా ఇదే "యావరేజి" అని బుకాయిస్తే, ఎవరు నమ్ముతారు? పోనీ రైతులు నమ్ముతారా? ఈ నినాదాలతో రైతాంగానికి ప్రజా సానుభూతి వస్తుందా? అసందర్భ, అబద్ధాందోళనతో రైతుల కష్టాలు గట్టెక్కుతాయా?

అసలు రహస్యం వేరే ఉంది!

హిట్లరు నాజీపార్టీ ప్రచారకులకొక "రహస్యం" చెప్పాడు. అబద్ధంకూడ పదే పదే ప్రచారం చేస్తే, నిజమని నమ్మే అమాయకులుంటారు. కనక "అబద్ధాస్త్రాన్ని" ధారాళంగా వాడమన్నాడు! ఈ నేషనల్ సోషలిస్టు ఉపదేశాన్నే మన కాంగ్రెసు సోషలిస్టులు మనసుకు పట్టించుకొన్నారు బహుశా! ఆ ప్రభావంలోనే ఎద్దారు మన అధ్యక్షులవారుగూడాను! కమ్యూనిస్టులు కూలీలను తమపై రెచ్చగొడుతున్నారని రైతులతో, కూలీ-రైతు సామరస్యం పేరిట రైతులకు ఊడిగం చేయిస్తున్నారని కూలీలతో! మీ ఆస్తులు 'స్వాహా' చేస్తారని షాహుకార్లతో! పట్టణ, కరువు ప్రాంతాల ప్రజలలో రేషను అర్థసేరు బియ్యం చాలంటున్నారు కమ్యూనిస్టులు, ఆదే కనీసం ముప్పాతిక సేరయినా కావాలని కేకలు! గ్రామాలకెళ్ళి ఆ దేనోటితో మీ ధాన్యాన్ని బస్తీలకు దోచిపెట్టమంటున్నారు కమ్యూనిస్టులు అని రైతులతో, బియ్యం బస్తా రు. 25 లు పెట్టి కొనుక్కోలేక అల్లాడుతున్నారు పేదప్రజలు, కార్మికులు అని మొసలి కన్నీళ్లు! అల్లే, కమ్యూనిస్టులు పురిదగ్గర రు. 11 చాలంటున్నారు, కనీసం రు. 12 అన్నా ఉండాలని మరో చెంప. అబద్ధాలకు అవినీతిగూడ కమ్యూనిస్టులపై యుద్ధం!

హతవిధీ! సిగ్గుతో మ్రగ్గిపోతుంది ఆంధ్రమాత. బోల్షివిక్కులపై బూతులాళ్ళతోనూ, అబద్ధాల అడుసులోనూ, నిర్మించిన నాజీ నిర్మాణమంతా శిధిలమవుతున్న చరిత్రను చూస్తూనే ఇదంతా! పాపము శమించుగాక! ప్రజలు రక్షించుగాక!

మద్రాసు ప్రభుత్వపు కొత్త ధాన్య సేకరణ విధానం

స్వేచ్ఛావ్యాపారంవల్ల కలిగే దుష్ఫలితాలు

1944—45 సంవత్సరంలో ధాన్యం ధరలూ, బియ్యం ధరలూ ఎలా ఉండాలి? అనే విషయంమీద మద్రాసు ప్రభుత్వపు సివిల్ సప్లయిస్ శాఖవారు యీనెల 18 వ తేదీన ఒక ప్రకటన గావించారు. ఆ ప్రకటనలో ప్రధానంగా యీక్రింది అంశాలు పేర్కొనబడ్డాయి.

1. బియ్యంధరలను యిక పెంచనవసరం లేదు. మొదటిరకం బియ్యానికి, మొంకొలుకులకూ మాత్రం మణుగు 1 కి రు. 0—8—0 హెచ్చించబడుతుంది. మిగిలిన వాటి ధరలు 1943-44 లో ఉన్న మాదిరిగానే ఉంటాయి.

2. (ఎ) ప్రభుత్వంసూచించినట్లుగా మిల్లు యజమానులు బియ్యానికి ఒకపట్టు పట్టించినచో, దిగుబడి ఎక్కువ వస్తుంది. ఈ ఎక్కువ దిగుబడివల్ల వచ్చే అదనపుశాతం రైతుకే అందజేయబడుతుంది.

(బి) మిల్లింగురేట్లుతగ్గింపువల్లవచ్చే తేడా, ఇదివరలో మిల్లుయజమానుల కనుకూలంగా యివ్వబడ్డ కొన్ని అలవెన్సులూ, రైతుకే చెందునట్లు మార్పబడతాయి.

(సి) సంచుల ధరలు తగ్గినందువల్లవచ్చే తేడాకూడ రైతుకే అందజేయబడుతుంది.

3. ఈ మార్పుల ఫలితంగా గ్రామాల్లో ధాన్యంధర కొంత హెచ్చుతుంది. బియ్యం ధరమాత్రం యథాప్రకారంగానే ఉంటుంది. కాని యీ మార్పులవల్ల వచ్చే అదనపుధరను రైతువద్ద ప్రభుత్వం కొన్నప్పుడు మాత్రమే యిస్తుంది.

4. గత సంవత్సరాల్లోలాగానే రైతులు మిల్లుయజమానులతోనూ, మధ్య దళారీలతోనూ ఒడంబడికలు, బేరాలు కుదుర్చుకొని ధాన్యం అమ్ముకోవాలి. మామూలు వ్యాపార సరళి విఫలమైనపుడూ, పర్మిటింగ్ ఆఫీసర్లు కొనదలచుకొన్న మొత్తంలభ్యంకానప్పుడూ, మాత్రమే ప్రభుత్వం జోక్యం కల్గించుకొని, గ్రామాల్లో ధాన్యానికి ధర నిర్ణయిస్తుంది.

మార్కెటురేట్లుయెలావున్నా, యీసీలింగ్ ధరలను తప్పక యిచ్చితీరాలని ప్రభుత్వోద్దేశంకాదు. కొత్తపంటలు వచ్చినప్పుడు ధాన్యంధరను కొంత తగ్గించికొంటూ, క్రమేణా సీలింగ్ రేట్లప్రకారం కొనాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోంది.

ఇవి ప్రభుత్వప్రకటనలోని ప్రధానాంశాలు.

యీ ధరలను మార్పుచేయునప్పుడు ప్రభుత్వం గతరెండుసంవత్సరాలఅనుభవాన్ని ఆధారంగా చేసికొందా? యీ ప్రకటనలో సూచించిన విధానం అమల్లోకివస్తే, ఎలాంటి ఫలితాలు కల్గుతాయి? యీ విధానంవల్ల ఉత్పత్తిదారులకూ, కొనుగోలుదారులకూ న్యాయం జరుగుతుందా? దొంగవ్యాపారం అరికట్టబడుతుందా? ధాన్యసేకరణవిధానం జయప్రదంగా కొనసాగుతుందా? అనే విషయాలు మనం ఆలోచించవలసి ఉంటుంది:

"బియ్యంధర హెచ్చించ నవసరం లేకుండానే, ధాన్యంధర కొద్దిగాహెచ్చించవచ్చుననీ, హెచ్చిస్తామనీ" ప్రభుత్వం ప్రకటించటం ముఖ్యంగా గమనించవలసిన విషయం. బియ్యంధర నాధారంగా చేసికొనే, ధాన్యపుధరను హెచ్చించవలెనని గతసంవత్సరమంతా రాష్ట్ర రైతుసంఘం తీవ్రమైన ఆందోళన సాగించింది. సంచిక్రింద రూపాయి మినహాయించటంలో ఏమాత్రమూ పనిబు లేదనీ, మిల్లింగ్ రేటు బస్తా 1 కి 0-8-0 చొప్పున సరిపోతుందనీ, బియ్యపు దిగుబడి100 కి 73 వరకు తప్పితంగా వస్తుందికాబట్టి పురివద్ద బస్తా 1 కి రు. 11-0-0 చొప్పున ధాన్యం ధర నిర్ణయించవలెననీకూడ ఆందోళన చేసింది.

బస్తా1కి రు. 11-0-0 ధర న్యాయమని రుజువౌతోంది.

గత సంవత్సరం ప్రభుత్వం ధరలను నిర్ణయించునపుడు మార్కెటులో సంచి ఖరీదు రు. 0-10-0 ఉంటే, రూపాయి చొప్పున మినహాయించింది. దిగుబడివిషయంలో ప్రభుత్వం కొన్ని మిల్లులను పరిశీలించినప్పటికీ, కృష్ణాజిల్లాలోఏమిల్లులోనూ నూటికి70వంతుల కంటే ఎక్కువ దిగుబడి రాలేదు. ఇలాంటి లెక్కల నాధారంచేసికొని ప్రభుత్వం తక్కువ ధరలను నిర్ణయించింది. ఆ తరువాత బందరు మిల్లుయజమానులు నూటికి 72 వంతులు బియ్యాన్ని గ్యారంటీ చేస్తూ పత్రికా ప్రకటనలు కూడచేశారు. కాబట్టి యీ విషయంలో రాష్ట్ర రైతుసంఘం సూచించిన సవరణలనే ప్రభుత్వం యిప్పుడు అంగీకరించింది. పై విషయాల నన్నిటినీ ఆధారపర్చుకొని అంచనా వేసినచో, 166 పౌనుల బస్తా1కి రు11-0-0 ధర నిర్ణయించవచ్చునని స్పష్టంగా కన్పడుతోంది. రాష్ట్రరైతుసంఘం సేకరించిన లెక్కల ప్రకారం, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ననుసరించి, ఒక్కపట్టు పట్టినచో నూకలతోసహా నూటికి 75 వంతుల బియ్యం వస్తుందని స్పష్టంగా రుజువౌతోంది, నూటికి20 వంతులు నూకలు బియ్యంలో, కలిసి ఉంటాయన్న విషయం ప్రభుత్వమే ఆమోదిస్తోంది. కాబట్టి దిగుబడి హెచ్చింపడంవల్లనూ, సంచి ధర తగ్గింపులవల్లనూ, మిల్లింగు ఛార్జీ వగైరాల తగ్గింపులవల్లనూ, ప్రభుత్వ అంచనాకు బస్తా 1కి 0-12-0 చొప్పున అదనంగా కలపవలసి వస్తుంది. కానీ ప్రభుత్వం బియ్యం ధరను మాత్రమే ప్రకటించి, ధాన్యం ధరను ప్రకటించకపోవటం మూలంగా మిల్లుయజమానుల-రైతులమధ్య జరుగు ఒడంబడికలవల్ల, బేరాలవల్ల సహజంగా రైతులే నష్టపడవలసి వస్తుంది. ఇంతేగాక, అదనపు ధరలను ప్రభుత్వం కొన్నప్పుడు మాత్రమే యిస్తామన్నారు. కాని మామూలుగా వ్యాపారస్తులు కొనే ధాన్యానికి వర్తించదన్నారు. మరోప్రక్క వ్యాపారస్తులు కొనే ధాన్యం పైననే ప్రభుత్వం ఆధారపడుతుందనీ, ప్రభుత్వం ముందుగా ధాన్య సేకరణకై ప్రయత్నించదనీ అంటున్నారు. అనగా, ఆచరణలో ప్రభుత్వం ధాన్యం కొనటమూ ఉండదు; యీ అదనపు ధరలు రైతుకు అందుబాటూకావు. ప్రభుత్వం స్పష్టమైన సీలింగ్ ధరలనునిర్ణయించకపోవటం మూలంగా రైతులు వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తోంది. శిస్తులూ, వ్యవసాయ ఖర్చులూ వగైరాలకోసం రైతులు సామాన్యంగా కొత్తపంటల్లోనే తమ ధాన్యం అమ్ముకుంటూ ఉంటారు. ఈ అదను నుపయోగించుకొని, వర్తకులు ధాన్యపు ధరలనుతగ్గించివేయుటకూడజరుగుతుంది. ఇప్పటికప్పుడే కొత్తధాన్యాన్ని బస్తా1కి రు. 8/కు కొనటం ప్రారంభమైందికూడ.

గత సంవత్సరపు అనుభవం

గత సంవత్సరపు అనుభవాన్నిబట్టి చూచినచో, రైతుకు న్యాయమైనధర యివ్వకుండా మిల్లుయజమానులకు విపరీత లాభాలు గిట్టేటట్టు ధరలు నిర్ణయించటం జరిగింది. అంచేత రైతులు తమవద్దఉన్న అదనపుధాన్యాన్ని విడుదల చేయ సంసిద్ధం కాకపోవటమూ, ప్రభుత్వం ధాన్యాన్ని నిర్బంధంగా కమాండీరు చేయటమూ, దీని మూలంగా రైతుల్లో అసంతృప్తి ప్రబలి, వ్యాపారస్తులకే రహస్యంగా అమ్మటమూ, జరిగింది. దీంతో వ్యాపారస్తులదొంగవ్యాపారంకూడజోరుగా సాగింది. అదనంగాఉన్న జిల్లాల్లోనే కొరత తాలూకాలున్న చోట, స్థానికావసరాలకు ఎక్కువ డిమాండు ఉండడంవల్ల, (గుంటూరుజిల్లాలో) ఎక్కువ ధరకుకొనటం, స్థానికంగాఎక్కువ అవసరాలులేని పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలో తక్కువధరకు కొనటమూ జరిగింది. వీటన్నిటినిబట్టి, ధాన్యానికి ఒక స్పష్టమైన ధరను నిర్ణయించకపోవడంవల్ల వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలపైననే రైతులు ఆధారపడవలసి వస్తోందన్నవిషయం స్పష్టమౌతోంది, రైతుకెంతో అన్యాయంకూడ కల్గుతోంది. కాబట్టి రైతులు తమంత తాముగాధాన్యసేకరణకై తోడ్పడునట్లు చేయుటకుగాను ప్రభుత్వం న్యాయమైన ధాన్యం ధరలను వెంటనే నిర్ణయించితీరాలి.

అన్నిటికంటె ప్రమాదకరమైన విషయం

ప్రభుత్వ ప్రకటనలో అన్నింటికంటె ప్రమాదకరమైన విషయం మరొకటిఉంది. ప్రభుత్వం స్వయంగా ధాన్యం కొనకుండా, వ్యాపారస్తులపైనా, మిల్లు యజమానులపైనే పూర్తిగా ఆధారపడుతుంది. సాధారణ వ్యాపార పద్ధతులవల్ల తగినంత ధాన్యం బయటకు రానప్పుడుమాత్రమే ప్రభుత్వం జోక్యం కల్పించుకొని, గ్రామాల్లో ధాన్యానికి ధరలు నిర్ణయిస్తుంది ఈ సందర్భంలో 1943-44 సంవత్సరాల్లోని అనుభవాన్నిగానీ, రైతు సంఘాల ఆందోళననుకానీ ప్రభుత్వం ఏమాత్రమూ దృష్టిలో ఉంచుకొన్నట్టు లేదు. స్వేచ్ఛావ్యాపారంవల్ల కల్గే దుష్ఫలితాలను గ్రహించినట్టుకూడ కన్పడటంలేదు. దొంగ వ్యాపారాన్ని ఆరికట్టుటకుగాను ప్రభుత్వమే పంటలో ఎనిమిదవ వంతు ధాన్యాన్ని కొని నిల్వచేయాలని గత సంవత్సరమంతా రాష్ట్ర రైతుసంఘం ఆందోళన చేసింది. మద్రాసు ప్రభుత్వానికి అప్పట్లో ఆహార సలహాదార్లుగా ఉన్నవారు యీ విషయాలను అమలుపరుస్తామన్నారేకాని, ఆచరణలోమాత్రం వ్యాపారస్తుల స్వేచ్ఛావ్యాపారానికే వదలివేయబడింది. ఫలితం, జనవరి, ఫిబ్రవరి మాసాల్లోనే అదనపు ధాన్యంలో చాలభాగం వ్యాపారస్తుల చేతుల్లోకి పోయింది. దొంగ వ్యాపారం విరివిగా సాగింది. గుంటూరుజిల్లాలో బియ్యపు బస్తా రు. 50 దాకా పెరిగింది. ఈవిధంగా మిల్లు యజమానులు దొంగ వ్యాపారం సాగిస్తూ, ప్రభుత్వాని కివ్వవలసిన కోటాకూడ సరిగా ఇవ్వక, తమకు రైతులు ధాన్యం అమ్మటంలేదనే కొంటివాదనప్రారంభించారు. దీనిమూలంగావిశాఖపట్నంగుంటూరు వగైరా కరువుప్రాంతాలకు సకాలంలో బియ్యం పంపలేకపోవటమూ, ఆకలిబాధతో అనేకమంది ప్రజలు మరణించటమూ జరిగింది. అందుకే ప్రభుత్వం కల్పించింది. దుంబాడు, నిజాం, రాయలసీమ కరువుకు పోగొట్టుటకై కాపత్రయపడటం, ధాన్యాన్ని కమాండీరు చేయుటకై రైతులపైదిరుగుడు పడటమూ జరిగింది. అప్పటికే చాలభాగం పరుకు వ్యాపారస్తుల చేతుల్లోకి పోవటం మూలాన పరిస్థితి విషమించింది. మిల్లు యజమానులు దాచిపెట్టిన దొంగనిల్వలను ప్రభుత్వం పట్టుకోలేకపోయింది. పైగా ప్రజల సహకారాన్నీ, రైతుల సహకారాన్నీకూడ పూర్తిగా నిర్లక్ష్యంచేసింది. అంచేతనే జూలై 14 వ తేదీ ప్రభుత్వ ప్రకటనతో మిల్లింగ్ సౌకర్యాలు వగైరా రద్దుచేయటం సంభవించింది. కమాండీరింగు విధానంతో ప్రభుత్వం అవలంబిస్తున్న అవకతవక పద్ధతులవల్లనూ, ధాన్యం ధరలు వగైరా విషయాల్లో ప్రభుత్వం మిల్లుయజమానులపక్షం వహించటంవల్లనూ, రైతాంగంలోకూడ తీవ్రమైన అసంతృప్తి వ్యాపించింది. కాబట్టి ప్రభుత్వం యీ అనుభవాన్ని మర్చిపోయి, పాతపాటే పాడటం గర్హించవలసిన విషయం. తిరిగి యీ పాతపాటే పాడినచో ప్రజల ప్రాణంతో చెలగాటాలాడుటకంటే మరేమీ ప్రయోజనం ఉండబోదన్న విషయం ప్రభుత్వం గుర్తించాలి. అంచేత అదనంగాఉన్న ధాన్యాన్నంతటినీ తరుగుప్రాంతాలకు పంపి, రేషనింగును జయప్రదం చేయవలెనంటే, మిల్లుయజమానులపై ఆధారపడకుండా, ప్రభుత్వమే ధాన్యంకొని నిల్వచేయాలి. అప్పుడే అటు రైతులకూ, ఇటు కొనుగోలుదారులకూ నష్టం కానిరీతిని ఆహార పరిస్థితి చక్కబడుతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే యీ క్రింది పనులను నెరవేర్చాలి.

1. 166 పౌ, ధాన్యంబస్తా 1కి రు.11-0-0 చొప్పున పురివద్దనే ధరను నిర్ణయించాలి. ప్రభుత్వమూ, వ్యాపారస్తులుకూడ ఒకేధరను అమలుపర్చాలి.

2. నేటినుండే ప్రభుత్వం స్వయంగా ధాన్యంకొని, స్టాకుచేయాలి.

3. ధాన్యసేకరణలో రైతు సంఘాల సహకారం తీసికోవాలి.

ఈ కోర్కెలను సాధించుటకూ, కరువుప్రాంతాల్లోని సోదర ప్రజల ప్రాణాలను కాపాడటానికి, రైతుసేవకులూ, ఇతర ప్రజాసేవకులూ ఐక్యతతో ఆందోళన కొనసాగించాలి.

— కడియాల గోపాలరావు
(ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షుడు)

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం,
సాధారణ సభ్యుల సమావేశం

కామ్రేడ్స్!

డిశంబరు 6 వ తారీఖు ఉదయం 9 గంటలకు బెజవాడలో రాష్ట్ర రైతుసంఘ ఆఫీసులో రాష్ట్ర సాధారణసభ్యుల సమావేశము జరుగుతుంది. ఇది చాల ముఖ్యమైన సమావేశం కాబట్టి, సభ్యులందరూ తప్పక హాజరుకా గోరుచున్నాము.

ప్రతిసభ్యుడు తన ప్రాంతములోని రాజకీయపరిస్థితిని గురించి వ్రాతరిపోర్టులు తేవాలి.

తూ. గో., ప. గో., కృష్ణ, గుంటూరు, నెల్లూరు, జిల్లాలలోని తాలూకా రైతు సంఘ కార్యదర్శులుగాని, అధ్యక్షులుగాని తప్పక హాజరుకావాలి.

బెజవాడ
20-11-44.

వందూరి ప్రసాదరావు,
ప్రధాన కార్యదర్శి

జాతీయైక్యతావారంలో -

— చంద్ర రాజేశ్వరరావు

గాంధీ - జిన్నా సంభాషణలు విఫలమయిన తర్వాత, దేశంలో మరొకసారి నిస్పృహా వ్యాపించింది. పరస్పర దూషణలు హానికరమనీ, తమ సంభాషణలలో తేలిన అంశాలను హిందూ - ముస్లిము లందరూ ప్రశాంతవాతావరణంలో చర్చించి, తాము తిరిగి కలుసుకోవడానికి పరిస్థితులు కల్పించమనీ, గాంధీజీ - జిన్నా సాహెబులు కోరారు. కాని నాయకుల సలహాలను తోసిపుచ్చి, కాంగ్రెసువాదులు, లీగువారు పరస్పరనిందలకు దిగారు. రాజకీయ వాతావరణం నానాటికి ద్వేషపూరితంగా తయారవుతోంది. గాంధీజీ - జిన్నా సాహెబులు తిరిగి కలుసుకోవడానికి వీలులేని పరిస్థితులు కల్పింపబడుతూ ఉన్నవి. కాంగ్రెసువాదులు, జిన్నాతో రాజీ అసంభవమనీ, కాబట్టి ముస్లిం జనసామాన్యంలో మాత్రం ప్రత్యక్షంగా ప్రచారంచేసి, రాజీకి పరిస్థితులు కల్పించాలనీ, అంటున్నారు. మరికొందరు కాంగ్రెసువాదులు, కాంగ్రెసు ముసుగుక్రింద దేశవినాశనకరమైన కార్యక్రమం సాగించుతున్న కాంగ్రెసు సోషలిస్టు ప్రచారానికి ఎరలయి, జిన్నా సామ్రాజ్యవాదంటు అనీ, అతని రాజీ సూచనలనే ఎప సంహరించాలనీ, కాంగ్రెసునుంచి కమ్యూనిస్టులను తొలగించి కాంగ్రెసు నిర్మాణాన్ని బలపరచి యుద్ధానంతర విప్లవంకోసం తయారుగావాలని అంటున్నారు.

లీగువారు, గాంధీజీ హిందూనాయకుడనీ, కాంగ్రెసు హిందూ పెత్తనంకోసం కృషి చేస్తోందనీ, పాతపాటను మొదలుపెట్టారు.

ఈ క్లిష్టపరిస్థితులలో ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ జాతీయైక్యతావారం జరపడానికి [illegible]యించింది. దేశనాయకులు గాంధీజీ జిన్నా సాహెబులు తాము తిరిగి కలుసు[illegible] పరిస్థితులు కల్గించమని ఇచ్చిన సందేశాన్ని కాంగ్రెసువాదులకు, లీగువారికి [illegible] తెవడానికి పూనుకొంది. వారిద్దరికి ఎక్కడ భేదాభిప్రాయాలు వచ్చాయో, కాంగ్రెసు, లీగుల మధ్య రాజీకుదరడానికి మనం ఏమిచెయ్యాలో, తెలియచెప్పడానికి ఈవారంలో కమ్యూనిస్టులు పూనుకొన్నారు. దీనిద్వారా గాంధీజీ - జిన్నా సాహెబులు తిరిగి కలుసుకోవడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పింపగూనుకొన్నారు.

చౌటపల్లి బహిరంగసభ

నేను జాతీయైక్యతావారంలో ఈ నెల 10వ తేదీన, చౌటపల్లి (కృష్ణాజిల్లా) వెళ్ళాను. ఈ గ్రామం ఆగష్టు ఘటనలలో తీవ్రంగా పాల్గొన్న గ్రామాలలో ఒకటి. షుమారు 40 మంది శిక్షింపబడ్డారు. బహిరంగసభ కోసం ప్రయత్నాలు బాగుగా జరుగకపోయినా టముకు వేయించినా సాయంత్రం 5 గంటలకు 300 మందికి పైగా చెరువు ఒడ్డున చేరుకొన్నారు. మారవనేని కాకుళయ్య అనే ఒక పెద్దరైతు సభకు అధ్యక్షత వహించారు. [illegible] ఉపన్యాస సారాంశం ఇది:- "నేడు యూరపు దేశాలలో అన్నిపార్టీలకు చెందిన దేశభక్తులు ఐక్యమయి, నాజీమూకలను తమ తమ దేశాలనుండి పారదోలి, ప్రజా ప్రభుత్వాలను స్థాపించు కొంటున్నారు. మిత్రసైన్యాలు జర్మనీ సరిహద్దుపై పోరాడుతున్నాయి. నాజీ జర్మనీ అతినెలలో ఓడించబడుతుంది. ఆ తర్వాత మిత్రబలాలన్నీ జపానుమీద కేంద్రీకరింపబడతాయి. త్వరలోనే జపాను కూడ ఓడింపబడుతుంది. ప్రజలు రాజ్యంచేసే స్వేచ్ఛాసమసంఘం ఒకటి నిర్మింపబడుతోంది.

ఇక మన భారతదేశం మాట ఏమిటి? కాంగ్రెసు-లీగు ఐక్యత ద్వారా జాతీయప్రభుత్వాన్ని సాధించి, ప్రపంచశత్రువైన ఫాసిజాన్ని నాశనం చేయటంలో భారతదేశం తన పూర్వ ఔన్నత్యానికి తగిన పాత్రను నిర్వహించి, స్వేచ్ఛా ప్రపంచంలో తన అగ్రస్థానాన్ని అధిష్టించడమా? లేక కాంగ్రెసు - లీగులు పరస్పర నిందారోపణలలో ప్రొద్దుపుచ్చుతూ ప్రజలను తరుపుకాలకాలానికి అప్పజెప్పి, బ్రిటిషు సామ్రాజ్యవాదులు భారతదేశంమీద మరికొంతకాలం పెత్తనం జమాయించి చూపోవడానికి అవకాశం కల్పించడమా? అనేది నేడు దేశభక్తులందరి ముందున్న సమస్య.

గాంధీజీస్వయంనిర్ణయసూత్రాన్ని అంగీకరించినా, గాంధీ - జిన్నాల సంభాషణలు విఫలమవడానికి ప్రధానకారణం ఏమంటే, షైలిసైటు తీసుకున్నతర్వాత ముస్లింమెజారిటీ ప్రాంతాలు విడిపోవాలని గాంధీజీ అనడం. జిన్నా ప్రస్తుతమున్న 6 బ్రిటిషురాష్ట్రాలుదానం చేయాలని అనడం ఈ ముఖ్యవిషయాలలో రాజీ కుదరలేదు. మిగతా చిన్న విషయాలలో రాజీ కుదరడం కష్టంగాదు. ముస్లిములు పరిశ్రమలలోనూ, విద్యలోను హిందువుల కన్నా చాల వెనుకబడిఉన్నారు. బెంగాలులో జమిందార్లలో అత్యధికసంఖ్యాకులు హిందువులు. అలాగే పంజాబు, సింధు, సరిహద్దురాష్ట్రం మొదలయిన ముస్లిము మెజారిటీ రాష్ట్రాలలో ప్రజలను దోచుకుతినే వడ్డీ వ్యాపారులు, వర్తకులు, మిల్లుయజమానులు, హిందువులు. దీనికితోడు, షుమారు 600 సంవత్సరాల చరిత్ర హిందూ - ముస్లిము రాజుల నాయకత్వంక్రింద హిందూ-ముస్లింల మధ్యజరిగిన పోరాటాలూ, మహమ్మదుగోరీ, పృథ్వీరాజ, అక్బరు—రాణాప్రతాప్, ఔరంగజేబు - శివాజీలు మనందరి బుర్రలలో ఉన్నారు. పై కారణాలవల్ల హిందూ మెజారిటీగల ఒక కేంద్ర ప్రభుత్వం ఉంటే, తాము అణచివేయబడతామనే భయం ముస్లిములకు ఉంది. అందుచే వారు మెజారిటీగా ఉన్న ప్రాంతాలు విడిపోవాలని కోరుతున్నారు. ముస్లిం జనసామాన్యంలో అత్యధికసంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహించుతున్న ముస్లిము లీగు ఈకోర్కెను ముందుగా బయటపెట్టింది. మిగతా ముస్లిం సంస్థలుకూడ జిన్నాతో పూర్తిగా ఏకీభవించకపోయినా యీ ముఖ్యసూత్రాన్ని బలపరుస్తున్నాయి. స్వాతంత్ర్యం కోసం కాల్పులకు గురిఅయినన సరిహద్దు రాష్ట్రంలోకూడ కాంగ్రెసువాదులు దాన్ని అంగీకరించారు: ఆ రాష్ట్రకాంగ్రెసుకమిటిలో 1942 లో స్వయంనిర్ణయసూత్రాన్ని సమర్థించుతూతీర్మానంచేయబడింది. కాబట్టి, అన్నిపార్టీల ముస్లిములు స్వయంనిర్ణయసూత్రాన్ని కోరుతున్నప్పుడు, ముస్లిం మెజారిటీ ప్రాంతాలలో ముందుగా షైలిసైటు పెట్టినా, విడిపోవడానికే ఎక్కువ వోట్లువస్తాయి. ఇట్టిపరిస్థితులలో షైలిసైటు పెట్టడంవల్ల లాభంలేకపోగా, నష్టంగూడ ఉంది. షైలిసైటు కోరడంలో కాంగ్రెసు ఉద్దేశ్యం, ముస్లిం వోట్లనుచీల్చి మెజారిటీ సంపాదించి, వారి న్యాయమైన కోర్కెను భగ్నంచేయడమేనని వారి అనుమానం. బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైన యస్. కె. పటిల్‌లాంటి ప్రముఖ కాంగ్రెసువాదుల ఉపన్యాసాలు వారి అనుమానాన్ని బలపరుస్తున్నాయి. షైలిసైటు పెడితే, ఒకవైపున కాంగ్రెసువాదులు, హిందూ మహాసభ వారు, మతతత్వవాదులు విడిపోగూడదనీ, మరొకవైపున లీగువారు, ముస్లిము మతతత్వవాదులు విడిపోవాలనీ తీవ్రప్రచారం చేస్తారు. ఇందుకు ఎవరిచేతనైనది వారు చేస్తారు. చివరకు దాలులు వెళ్లెదగ్గర రక్తపాతం సహితం జరుగుతుంది. భారతదేశమంతటా హిందూ-ముస్లిముల ఇదివరకు కని విని ఎరుగని విధంగా, కలహాలు జరిగే అవకాశం ఉంది. హిందూ — ముస్లిముల మధ్య అంతర్యుద్ధం లాంటిది జరుగవచ్చు. దీనివల్లలాభపడేది ఎవరు? బ్రిటిషు సామ్రాజ్యవాదులు, మనదేశాన్ని ఇంతకాలమునుంచీ చీల్చి పరిపాలించడం అనే కుటిల రాజనీతితో ఉంటారు. షైలిసైటువల్ల వారిరాజనీతికి ఇంకా అవకాశంకల్పించబడుతుంది. వారి రాజనీతిని భగ్నంచేయడానికి హిందూ-ముస్లింఐక్యతయే వజ్రాయుధం. కనుక కాంగ్రెసు వాదులు షైలిసైటు లేకుండానే ముస్లిం మెజారిటీ ప్రాంతాలు విడిపోడానికిఅంగీకరించితె, ముస్లింలీగువారిలో గల అనుమానాలు తొలగిపోతాయి. అప్పుడు వారిచే పంజాబులో హిందూస్థానీ మాట్లాడే అంబాలా డివిజనును, అస్సాము రాష్ట్రాన్ని జిన్నాసాహెబు కోరకుండాఉండేలాగునచేయవచ్చు. ముస్లింలీగు పంజాబీ సిక్కుల, హిందువుల, బెంగాలీ హిందువుల, న్యాయమైన హక్కులను అంగీకరించి, వారి అనుమానాలను తొలగించి, పంజాబు, బెంగాలు పాకిస్థాన్‌లో భాగంగా చేర్చుకొనేలా చేయవచ్చును. ఇదే కాంగ్రెసు—లీగు ఐక్యతకు, దేశస్వాతంత్ర్యానికి మార్గం. వేరే మార్గంలేదు.

కాంగ్రెసు - కమ్యూనిస్టులు

"ఇట్టి కాంగ్రెసు-లీగు ఐక్యతను వ్యతిరేకించేవారు కాంగ్రెసు నుండి కమ్యూనిస్టులను తొలగించడానికి తీవ్ర కృషి చేస్తున్నారు. కాంగ్రెసు-లీగుఐక్యతనువ్యతిరేకించడంద్వారా వారు ఎలా దేశవినాశనానికి దారితీస్తున్నారో, అలాగే కాంగ్రెసు నుండి కమ్యూనిస్టులను తొలగించేవారి ప్రయత్నాలద్వారా కాంగ్రెసును విచ్ఛిన్నం చేస్తున్నారు. 1937 రాష్ట్ర శాసనసభల ఎన్నికలలో కాంగ్రెసు జండాను కమ్యూనిస్టులు, సూర్యరస్మికూడ చొరబడ వీలులేని మునగాలవంటి రాజకీయారణ్యాలకు తీసుకుపోయారు. ఎన్నో ఇక్కట్ల పాలైనారు. కార్మికులను కాంగ్రెసు జండాక్రిందకు తీసుకువచ్చారు. కృష్ణాజిల్లాలో కాంగ్రెసు నాయకమ్మన్యులైనగొట్టిపాటిబ్రహ్మయ్యగారిలాంటివారు, 1940జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు పరమశత్రువైన చల్లపల్లి జమీందారుకు కాంగ్రెసును అమ్మజూస్తే, ఇతర కాంగ్రెసు సేవకులతోపాటు కమ్యూనిస్టులు రంగంలో నిలబడి, చల్లపల్లి పార్టీని ఓడించి కాంగ్రెసు ప్రతిష్టను కాపాడటంలో ప్రధానపాత్రను వహించారు. ఈ విధంగా కాంగ్రెసును బలపరచిన కమ్యూనిస్టులు, భారతదేశ రాజకీయరంగంలో, ముఖ్యంగా ఆంధ్ర రాజకీయరంగంలో, ఒక బలమైన శక్తిగా నేడు ఉన్నారు. అట్టి కమ్యూనిస్టులను కాంగ్రెసునుండి తీసివేయడమంటే, 60 సంవత్సరాలనుండి ఎంతోమంది దేశభక్తుల త్యాగంతో నిర్మించిన కాంగ్రెసు భవనాన్ని కూల్చివేయడమన్నమాట. స్వాతంత్ర్యాశయానికే ముప్పు తేకూర్చడమన్నమాట." (మిగతా ప్రక్క పేజీలో)

నెహ్రూ జన్మదినోత్సవం

మన దేశంలో గాంధీమహాత్ముని తరువాత గొప్ప జాతీయనాయకుడు పండిట్ నెహ్రూ. భారత జాతీయోద్యమాన్ని యూరపియన్ దేశాల సోషలిస్టు ఉద్యమంతోను, వలసదేశాల స్వాతంత్ర్యపోరాటంతోను, జతపరచిన మొదటి నాయకుడు నెహ్రూ.

1930 లో సత్యాగ్రహ పోరాటం విఫలమైనప్పుడు దేశమంతటా నిరాశ వ్యాపించింది. అప్పుడు కాంగ్రెసు సంస్థను సంకుచితపరచడానికి కొందరు కాంగ్రెసునాయకులు ప్రయత్నించారు. గాంధీవాదులకు తప్ప, సోషలిస్టులకుగాని - ఇతర తీవ్రవాదులకుగాని, కాంగ్రెసులో స్థానంలేకుండా చేయడానికి ఏటిల్, కృప్లానీ ప్రభృతులు యత్నించారు. ఈపోకడను నెహ్రూ ఎదుర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యంకోరే రాజకీయపక్షాల వారందరికీ కాంగ్రెసులో ఉండేట్లు చేశారు.

అంతేకాదు, నెహ్రూ రైతు సంఘాలతోను, కార్మికసంఘాలతోను, దగ్గరసంబంధం ఉంచుకునేవారు. కాంగ్రెసు ప్రణాళికలో వారి కోర్కెలకు ప్రాధాన్యత యిచ్చారు. ఈ విధంగా కాంగ్రెసు బ్రహ్మాండమైన ప్రజాస్వామ్యశక్తిగా పరిణమించింది. ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులకు గొప్పవిజయం లభించింది. కాంగ్రెసు సభ్యత్వం 40 లక్షలకు పైగా పెరిగింది. కాంగ్రెసు ప్రజాసామాన్యం యొక్క విశ్వాసాన్ని చూరగొంది.

నెహ్రూ ఫాసిజానికిబద్ధవిరోధి, సామ్రాజ్యవాదానికి శత్రువు, సోవియట్ యూనియన్‌కి మిత్రుడు. అట్టి నెహ్రూ నేడు జైల్లో నిర్బంధించబడియున్నారు. ఈనెల 14వ తేదీ నెహ్రూ 56 వ జన్మదినోత్సవంనాడు దేశదేశాల్లోను నెహ్రూ గుణగణాలన్నుప్రశంసిస్తూ, బహిరంగసభలు జరిగాయి. పలువురు ప్రముఖులు జన్మదినోత్సవ సందేశాలు పంపించారు. మన ఆంధ్రరాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘాల ఆధ్వర్యాన యీ క్రిందిచోట్ల బహిరంగసభలు జరిగినట్లు రిపోర్టులు వచ్చాయి. మదనపల్లి, కాకినాడ, భీమవరం, గుంటూరు, దావల్లి, నత్తినపల్లి, వేలపాలెం, మంచికంపూడి, పెదపాడు, తుమ్మగల్లు, నందికొట్కూరు, అనుగ్రోలువారి పాలెం, అంతర్వేదిపాలెం. భీమవరం సభకు 4,000 మంది ప్రజలు వచ్చారు. అధ్యక్షతవహించిన డాక్టరు ఎం వి. కృష్ణారావుగారు (కాంగ్రెసు) సభను ముగిస్తూ, యిలా ఉపన్యసించారు: "ఈసభ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరుగుతోంది. నేను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడ్నికాను. ఆపార్టీ యొక్క రాజకీయాలతో నాకు అభిప్రాయభేదాలున్నాయి. అయినా, నెహ్రూవంటి మహానాయకుని జన్మదినోత్సవంనాడు అందరూ కలిసి అభివందన లంపజేయాలి." నెహ్రూను విడుదలచేయాలని కోరుతూ పై సభలలో తీర్మానాలు చేయబడ్డాయి.

కమ్యూనిస్టు-కాంగ్రెసుసంబంధాలు

ప్రశ్నలు - జవాబులు

నా ఉపన్యాసం ముగిసేటంతవరకూ ఒక్క ప్రశ్నగూడ లేకుండా కాంగ్రెసువాదులు ఓర్పుతో కూర్చున్నారు. ఉపన్యాసానంతరం కొన్నిప్రశ్నలు అడిగారు. అందులో ప్రధానమైనది "కాంగ్రెసులో ప్రత్యేక పార్టీలు ఉండటం కాంగ్రెసుకు బలహీనంకాదా? మూలవిషయాలలో అభిప్రాయభేదాలున్నప్పుడు కాంగ్రెసు బయట ఉండటం శ్రేయస్కరం గాదా?"

నా సమాధానం:— "కాంగ్రెసు భారత స్వాతంత్ర్యం కోరే వారందరి ప్రజాసంస్థ. అందులో స్వాతంత్ర్యంకోసం పాటుబడే అన్ని పార్టీలు, రాజకీయగ్రూపులు ఉంటూ వచ్చినాయి. ఈ వివిధపార్టీలు, రాజకీయగ్రూపుల మధ్య స్వాతంత్ర్యసంపాదన వస్తువులో భేదాభిప్రాయం వచ్చినప్పుడు, తమతమ పద్ధతులు ఎలా సరియైనవో ప్రచారం చేసుకోడానికి, ఇతరులను తమ అభిప్రాయాలవైపు మార్చుకోడానికి హక్కుంది. ఈ విధంగానే కాంగ్రెసువంటి విలీషన్లసంస్థగా ప్రారంభమై ఇంత బలవత్తరమైన సంస్థగా తయారయింది. కాంగ్రెసు చరిత్రగూడ దీనినే రుజువుచేస్తుంది. 1907 లో లోకమాన్యతిలకు గోఖలేల మధ్య సూరత్‌కాంగ్రెసులో చీలికలువచ్చాయి. 1914 యుద్ధారంభంలో కాంగ్రెసు మితవాదుల చేతులలో ఉండి నిస్తబ్దంగా ఉండుటవల్ల అనిబెంటు ప్రభృతులు హోంరూలు లీగును స్థాపించి, హోంరూలు ఉద్యమాన్ని నడిపారు.

1922 లో మొదటి సత్యాగ్రహోద్యమం ఆపివేయబడిన తర్వాత, శాసనసభలలోకి పోవాలా వద్దా అనే దానిమీద గయా కాంగ్రెసులో సంఘర్షణ వచ్చింది. శాసనసభలలోకి వెళ్లాలనేవారందరూ సి. ఆర్. దాస్, మోతీలాల్ నెహ్రూ నాయకత్వంక్రింద స్వరాజ్య పార్టీని ఏర్పరచారు. చివరకు 1924 బెల్గాం కాంగ్రెసులో కాంగ్రెసు శాసనసభా ప్రవేశాన్ని అంగీకరించింది.

1927 లో కాంగ్రెసుచే సంపూర్ణ స్వాతంత్ర్యం గమ్యస్థానంగా అంగీకరింపజేయడానికి జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంక్రింద 'ఇండిపెండెన్సులీగు' ఏర్పడింది. కాంగ్రెసు 1929 లో లాహోరు కాంగ్రెసులో సంపూర్ణ స్వాతంత్ర్యం స్వీకరించింది.

అలాగే 1934 లో కాంగ్రెసు సోషలిస్టు పార్టీఏర్పడింది. కమ్యూనిస్టులుకూడా అప్పుడు కాంగ్రెసులో చేరారు. 1938 లో ఫార్వర్డుబ్లాకు ఏర్పడింది.

కమ్యూనిస్టు వ్యతిరేకులు కాంగ్రెసు చరిత్రకు విరుద్ధంగా పోయి, కాంగ్రెసును ఒక రాజకీయగ్రూపుగా చేస్తే, కాంగ్రెసు నిర్జీవంగా తయారవుతుంది. దేశస్వాతంత్ర్యానికే హానికరం.

కమ్యూనిస్టులఅంతిమఆశయం, స్వాతంత్ర్యం తర్వాత కమ్యూనిజం స్థాపించుటకే మాట వాస్తవమే. కమ్యూనిజం నేడు భారతదేశం ఎదుటనున్న సమస్య గాదు. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే నేటి తక్షణ కర్తవ్యం. కమ్యూనిస్టుల అంతిమఆశయం కమ్యూనిజం అని మేము నేడుగాదు చెప్పింది. 1920 లో కమ్యూనిస్టుపార్టీ పుట్టినప్పటినుంచీ చెబుతూవచ్చాం. ఇది అందరికీ తెలిసిన విషయమే. సోషలిజం భారతదేశానికి ముక్తిమార్గమని నమ్మి ప్రచారంచేసే జవహర్లాలుకు కాంగ్రెసులో స్థానంలేదా?

కమ్యూనిస్టులు 1941 లో వ్యక్తి సత్యాగ్రహంలో చేరలేదని మరొకవాదన. కాంగ్రెసు నాయకులు, పర్కర్లు నామమాత్రమైన యుద్ధ వ్యతిరేకతను ప్రదర్శించి జైళ్ళకు పోతే, కమ్యూనిస్టులు యుద్ధఫండుల వి[illegible] మొదలైనవాటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించారు. అనేకమంది దీర్ఘకాల శిక్షలను భవించారు. ఇంకా కొంతమంది అనుభవించుచున్నారు. కయ్యూరు యోధులు ఉరికంబాలెక్కారు.

ఇంక ప్రజాయుద్ధంమాట: 1941 జూనులో సోవియటు జర్మనీ యుద్ధం వచ్చిన తర్వాత ఫాసిజాన్ని ఓడించడానికి కాంగ్రెసు - లీగు ఐక్యతను సాధించి యుద్ధంలో పాల్గొనుట ద్వారాను, జాతీయ ప్రభుత్వం సాధించుట ద్వారాను స్వాతంత్ర్య సంపాదించగలమని ప్రచారం చేశాం. కాని 1942 ఆగస్టు వరకూ కమ్యూనిస్టులు కాంగ్రెసులో ఉండగూడదనే ప్రశ్న రాలేదు. ఎటుతిరిగీ ఆగస్టు అల్లరులలో కమ్యూనిస్టులకు కాంగ్రెసు దేశభక్తులకు మధ్య చీలిక వచ్చింది. వైషమ్యాలు ఏర్పడినవి కమ్యూనిస్టులు విధ్వంస కార్యక్రమం కాంగ్రెసు ఇవ్వలేదనీ, దీనివల్ల స్వాతంత్ర్యంరాదనీ ఫాసిజం రావడానికి అవకాశాలుఏర్పడుతాయని దేశభక్తులకు ఓర్పుతో చెప్పాం. గాంధీజీ, కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు, మైస్రాయికి వ్రాసిన ఉత్తరాలవల్ల, కిషోరీలాలు మష్రువాలాగారి ప్రకటనవల్ల, ఇది కాంగ్రెసు కార్యక్రమం కాదని తెలిపోయింది. ఇక కమ్యూనిస్టులు ఆగస్టు 'విప్లవానికి' ద్రోహంచేశారని అనడంచేసికి, కాంగ్రెసువాదుల వైషమ్యానికి పునాది లేదు. కాంగ్రెసు వాదులు కమ్యూనిస్టులతో కలిసి ఐక్య ప్రజాసంఘాలలో ప్రజలకు సేవచేయడానికి పూనుకోవాలి."

అధ్యక్షోపన్యాసం

నా సమాధానానంతరం, అధ్యక్షుడు కాకుళయ్యగారు చక్కని ఉదాహరణలతో యీ క్రింది విషయాలు చెప్పారు. "కమ్యూనిస్టులు నిష్కళంక దేశసేవకులు. వారిని కాంగ్రెసు నుండి తీసివేయడంవల్ల కాంగ్రెసు దెబ్బతింటుంది. కాంగ్రెసు ఒక మహాసముద్రం వంటిది. గంగా గోదావరీ మొదలైన నదులు దానిలో పడుతూ ఉంటాయి. ఇవి లేకపోతే సముద్రం ఇంకిపోతుంది. కమ్యూనిస్టులు చెప్పినవి బాగానే ఉన్నవి.

సోవియటురష్యా ప్రపంచాన్ని కాపాడింది. ప్రతిదేశంలో కమ్యూనిస్టులు ప్రభుత్వంలోకి వస్తున్నారు. సోవియటురష్యానుచూచి మనం భయపడవలసిన అవసరంలేదు. సోవియటు రష్యా యొక్క ఆ విశాలబాహువులు ఎప్పుడు మన భారతదేశాన్ని కౌగలించుకుంటాయా అని ఎదురు చూస్తున్నాను" కాకుళయ్యగారి ఉపన్యాసంతో సభ జయప్రదంగాముగిసింది.

11 వ తేదీన జొన్నపాడులో వంగపాటి రంగారెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగింది. 500 మంది రైతు-కూలీలు వచ్చారు. 12 వ తేదీన పామర్రులో జరిగిన సభకు 400 మంది 13 వ తేదీ రాత్రి వెంట్రప్రగడలో 400 మంది వచ్చారు. 14వ తేదీ సాయంత్రం గుడివాడలో జరిగిన బహిరంగసభకు ముందు ఊరేగింపు జరిగింది. వెంట్రప్రగడ బాండు, 1000 మంది వాలంటీర్లు, 20 బండ్లమీద జాతీయనాయకుల చిత్రాలమర్చబడిన ప్రభలు ఊరేగుతూఉంటే, జాతీయసైన్యం నడుస్తున్నదా? అనిపించింది. ముఖ్యంగా స్త్రీల ఉత్సాహం ఆశ్చర్యం గొల్పింది. పట్టణప్రజలు, చుట్టువట్ల గ్రామాల ప్రజలు 7,000 మంది వచ్చారు. 800 మంది స్త్రీలుగూడ పిల్లలను చంకవేసుకొని వచ్చారు. రాత్రి "కష్టజీవి" బుర్రకథను 10,000 మంది ప్రజలు విన్నారు.

రష్యా విప్లవనోత్సవం

శ్రీమతి పద్మజనాయుడు సందేశం

ఈ నెల 7వ తేదీని దేశమంతటా 27 వ రష్యా విప్లవ వార్షికోత్సవం జరిగింది. హైదరాబాదులో జరిగిన బహిరంగసభలో 600 మంది హిందూ - ముస్లిం విద్యార్థులు పాల్గొన్నారు. ఇత్తిహాదుల్ ముసల్మీన్ (హైదరాబాదు ముస్లింప్రజల రాజకీయసంస్థ) స్టాండింగ్ కమిటీ సభ్యులైన అక్బర్ వుహాఖాన్ సోవియట్ కళను ప్రశంసిస్తూ ఉపన్యసించారు. కామ్రేడ్ రాజబహదూర్ గౌడ్, కామ్రేడ్ మగ్దుం మొహియుద్దీన్ సోవియట్ ప్రజల జీవిత విధానాన్ని వర్ణించారు.

శ్రీమతి సరోజినీనాయుడు కుమార్తె, పద్మజనాయుడు. యీ క్రింది సందేశాన్ని పంపించారు.

"....విప్లవానికి ముందు రష్యా పరిస్థితి, [illegible] మన దేశ పరిస్థితికి, తేడా అంతగాలేదు. [illegible] విషయంలోమాత్రం తేడా [illegible], [illegible] నిరంకుశ పరిపాలననుండి [illegible] సంపాదించుకుని, అందరూ [illegible] [illegible]దంతో జీవించడానికి, ఒక కొత్త [illegible] [illegible] కనిపెట్టేందుకు వారు తహతహ[illegible]. షుమారు పాతికసంవత్సరాలలో [illegible] స్థితికివచ్చిన యీ కొత్త రాజ్యాంగమే [illegible] మానమైన ధైర్యసాహసాలతో, అసమా[illegible]మైన త్యాగదీక్షతో, ప్రపంచాన్ని [illegible] అనే రాక్షసినుండి కాపాడగలిగింది. [illegible]తీయులమైన మనంకూడా రష్యావలె స్వాతంత్ర్యపిపాసతో ముందుకు [illegible] యితే, ప్రపంచంలో ఎవ్వరూ మనల్ని [illegible] నదేశంగా ఉంచలేరు."

8 వ

అఖిలభారత విద్యార్థి మహాసభ, కలకత్తా

అఖిలభారత విద్యార్థి మహాసభ ఈ సంవత్సరం డిశంబరు క్రిస్‌మస్ సెలవుల్లో కలకత్తాయందు జరుగుతుందని, అఖిలభారత విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ ప్రశాంత సన్యాల్‌గారు తెలియజేస్తున్నారు.

డిశంబరు 10 వ తేదీలోగా విద్యార్థి సంఘాల్లో సభ్యులను చేర్పించడం పూర్తి కావాలి.

"నాగార్జునకొండ శిల్పాలు తిరిగి ఇస్తాం"

ప్రజాందోళనకు విజయం

భారత పురాతన వస్తుపరిశోధన శాఖ డైరెక్టరు జనరలుగారు నాగార్జునకొండ నుండి శిల్పాలిలాల వేరుచేయబడవని తెలియజేశారు. కొద్దిరోజుల్లో మద్రాసునందు జరుగనున్న భారత చారిత్రక మహాసభ సమావేశం పూర్తైనతర్వాత నాగార్జునకొండ శిల్పాలను తిరిగి నాగార్జునకొండకే చేరుస్తామనీ, యీ సమస్యపై ప్రజాందోళన విరమించమనీ మద్రాసు పురాతన వస్తుపరిశోధనశాఖ సూపరింటెండెంటుగారు కోరుతున్నారు.

నాగార్జునకొండ శిల్పాలను దర్శించాలంటే సరియైన రోడ్డువసతిలేక ప్రజలు యిబ్బంది పాలవుతున్నారు. అందుచే, గుంటూరుజిల్లా బోర్డు ప్రెసిడెంటుగారు మాచెర్ల స్టేషను నుండి నాగార్జునకొండవరకు ఒక కంకర రోడ్డును నిర్మించుటకు వాగ్దానంచేశారు. ఇతరరాకపోకలుకూడా సక్రమంగా యేర్పాటు చేయమని జిల్లాఅధికారులను కోరుతున్నారు.

రావుకమిటీ బిల్లుపై అభిప్రాయాలు ప్రకటించాలి

హిందూ లా సంబంధమైన రావుకమిటీవారు రిపోర్టు వ్రాశారు. చిత్తుబిల్లులను తయారు చేశారు. ఆబిల్లులలోవున్న మేలును గురించీ, లోపాలను గురించీ, మనము సూచించవలసిన సవరణలనుగూర్చి ఇదివరలో "ప్రజాశక్తి"లో రెండు వ్యాసాలు వ్రాయబడినవి. అందుకొరకు మన మాందోళనచేశాం. మహజర్లు పంపాం. ఇప్పుడు రావుకమిటీవారు ఆబిల్లులను చట్టంగా చేయబోయేముందు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనుటకు ఇండియా అంతా పర్యటనం చేయబోతున్నారు. త్వరలోనే మన మద్రాసుకూడ రాబోతున్నారు. బెజవాడకూడ తమ కార్యక్రమంలో వేసుకోవలసిందిగా మన మహిళాసంఘం తరఫున ఆకమిటీవారిని ఆహ్వానిస్తున్నాము. వారువచ్చే ముందువారిరాకనుగూర్చిరెండుమూడురోజులు ముందుగాప్రకటనచేస్తాము. కాబట్టి సోదరీమణులందరుఅనాటికి బెజవాడకువచ్చి మనసవరణలను,సూచనలను ఏకోన్ముఖంగా తెలియపరచుటకుగాను రావలసిందనికోరుతున్నాను.

మహిళా సేవకురాండ్రందరు తమ తమ ప్రాంతాలలోను స్త్రీల కందరిని యీవిషయం ఇప్పటినుండి తెలియజెప్పి, బిల్లులను వివరించి, ఉత్సాహపరచి వేలకొలది సోదరీమణులు వచ్చేలా చేయవలసిందని కోరుతున్నాను.

ఈలోగా సభలు, సమావేశాలు, జరిపి, మన సవరణలను, సూచనలను తీర్మానాల రూపంలో ఆమోదింపజేసి పత్రికలకు పంపగోరుచున్నాను.

బి. యన్. రావుకమిటీకి పంపే మహజరులో స్త్రీ పురుషులు, అందరిచేత సంతకాలు చేయించి ఈక్రింది అడ్రసుకు పంపాలని కోరుతున్నాను.

మానికొండ సూర్యావతి,
కృష్ణాజిల్లా మహిళా సంఘం,
సూర్యారావుపేట, బెజవాడ.

★ భారతదేశం అస్వతంత్రంగా ఉన్నంతకాలం బ్రిటన్‌కు కూడ స్వాతంత్ర్యం ఉండదు ★

[హారీపాలిట్ బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి. అతడీ మధ్య "శాంతిస్థాపనకు మార్గమేది ?" అనే గ్రంథం రచించాడు. అందులోని ఒక అధ్యాయంనుండి ఈ వ్యాసం సేకరించబడింది. హారీపాలిట్ వయస్సు 52. అతడొక బ్రిటిష్ యంత్రపరిశ్రమలో సామాన్య కార్మికుడుగా పనిచేశాడు. ప్రముఖ బ్రిటిష్ కార్మికోద్యమనాయకుల్లో ఒకడు. క్రిందటినెల ఆఖరివారంలో జరిగిన బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ఇతడే భారతదేశ స్వాతంత్ర్యాన్ని గురించి ఒక తీర్మానం ప్రతిపాదించాడు. అది ఏకగ్రీవంగా ఆమోదించబడింది. సం.]

మిత్రరాజ్యాల ప్రతినిధులందరూ కలిసి సంతకాలుచేసిన అట్లాంటిక్ చార్టర్ లో "అన్ని దేశాల ప్రజలు తమకిష్టమైన రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించుకోవచ్చు" నని ఉంది. "స్వాతంత్ర్యం కోల్పోయిన ప్రజలంతా తమ తమ దేశాలలో స్వతంత్రంగా పరిపాలన చేసుకోవచ్చు," నని ప్రకటించారు. కాని యీ సూత్రం వలసదేశాలకు వర్తించదంటూ చర్చిల్ ప్రధాని పలికారు. అయితే, భారతదేశ సమస్యను పరిష్కరించేది చర్చిల్ కాదు; ప్రజలు. పరాధీన దేశాల్లో పెట్టుబడులు పెట్టి, లాభాలమీద లాభాలు గడిస్తున్న బ్రిటిష్ గుత్త వ్యాపారస్తులు బ్రిటిష్ప్రజలులోంగరు. భారతదేశ సమస్యలు వారి చేతుల్లో విడిచి పెట్టము. బ్రిటిష్ ప్రజలకైన మనకు సంబంధించిన సమస్యలెన్నో ఉన్నాయి. వాటిని మనస్వశక్తితోనే పరిష్కరించుకొనబోతున్నాం. భారతదేశ సమస్యకూడా అట్టిదే.

వెంటనే, యీ రోజునే, మనం భారతదేశ సమస్యను ఎందుకు పరిష్కరించాలి ? అందుకు ముఖ్యంగా రెండు కారణాలున్నాయి. మొదటిది యూరప్‌లో హిట్లరుకు అవసాన కాలం సమీపించింది. త్వరలోనే జపానును కూడా ఓడించడానికి ఏర్పాటులు ప్రారంభమవుతాయి; రెండవది, యుద్ధానంతరం భారతీయులు, ఇతర వలసదేశప్రజలు, స్వతంత్ర పోరాటం సహకారం చేస్తేగాని ఎన్నో క్లిష్ట సమస్యలకు పరిష్కారమార్గం ఉండదు.

భారతదేశ ప్రజల్ని మనం అమానుషమైన పద్ధతులతో అణచియుంచితే, మనకు నిజమైన స్వాతంత్ర్యం ఎలా ఉంటుంది ? మన ప్రజాజీవితం బాగుపడ్డానికి కొత్తమార్పులెన్నో కావాలని మనం ఆందోళన చేస్తున్నాం. ఈ ఆందోళనతోబాటు పరాధీనదేశాల భవిష్యత్తును బాగుచేయడానికి కూడా పాటుపడకపోతే, కొత్తవ్యవస్థ ఎలా లభిస్తుంది ?

నిరంకుశ విధానం

మన బ్రిటిష్ ధనాఢ్యులు వలసదేశాలలో పెద్దపెద్ద మొత్తాలు పెట్టుబడిపెట్టి, విపరీతమైన లాభాలు సంపాదిస్తున్నారు. అక్కడి ముడిసరుకులు, కార్మికుల శ్రమశక్తి, చవక. అందువల్ల బ్రిటిష్ పరిశ్రమల్లో వారికెక్కువ లాభాలొస్తున్నాయి. గుత్తవ్యాపారస్థులు, బ్యాంకర్లు ఈవిధంగా లాభాలమీద లాభాలు సంపాదించి, కొవ్వెక్కిపోయి వున్నారు. వలసదేశాల ప్రజల్ని పీల్చిపిప్పి చేయడం ద్వారా వచ్చిన అధికలాభాలతోనే వీరు మన బ్రిటిష్‌కార్మికులకు అప్పుడప్పుడు ఎక్కువ జీతాలు, అలవెన్సులు, యిస్తూ ఉంటారు. రాజ్యాధికారం కూడా వీరి చేతుల్లోనే ఉండడంవల్ల, అక్కడి పారిశ్రామికాభివృద్ధికి వీరు పెద్దఆటంకాలు ఇన్నీ అన్నీ కావు.

ఈవిధంగా విదేశీ గుత్తవ్యాపారస్థుల పెత్తనం వలసదేశాల్లో పాతుకుపోయి ఉన్నందున, కోట్లకొద్దీ ప్రజలు పేదరికంతో కృంగిపోతున్నారు. కరువుకాటకాలు భయంకర రూపం దాల్చాయి. కార్మికుల జీతభత్యాలు బహు తక్కువ. రైతులు భరించ శక్యంకాని అప్పులబాధతోను, శిస్తులతోను, కృశించుతున్నారు. ఇట్టి పరిపాలనా విధానమే మన దేశంలోఉంటే, ఒక్కరోజైనా మనం సహించం. వాక్స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం లేదు. సభాస్వాతంత్ర్యం శూన్యం. వేలసంఖ్యలో వారినాయకుల్ని అరెస్టుచేసి జైళ్లలో పెడతారు. కొరడా దెబ్బలతో అవమానపరుస్తారు. కాల్చి చంపుతారు. జాతిద్వేషాలు రెచ్చగొట్టి, సామాన్యుల చీలికలు కల్పిస్తారు. కొంతమంది గులాముల్ని చేరదీసి, వారే ప్రజాప్రతినిధులంటూ బాకాలూదుతారు.

ఇట్టి పాలనవిధానానికి కారకులైన గుత్తవ్యాపారస్థులు, వారి ఏజంట్లు మన బ్రిటిష్ కార్మికులతో అప్పుడప్పుడు "మీకింత ఎక్కువ జీతా లిస్తున్నాం ! వలసదేశాల్లో కార్మికులు తక్కువజీతాలకు పనిచేస్తున్నారు ; అందువల్ల మేము పోటీలో నిలబడలేకున్నాం ; అంటూ కపటనటనం అడుతున్నారు.

ఇంతెందుకు మొదటిది దారితీసిందో మనం చూశాం. పసిఫిక్కులో జపాను యుద్ధం ప్రకటించినప్పుడు వలసదేశాల ప్రజలు ఒక మూడిగా, తమ యావచ్ఛక్తినీ ఉపయోగించి జపాను ముష్కరుల్ని ఎదుర్కోలేదు. పాత పాలకులపోయి కొత్త యజమానులు వస్తారుగాని, యుద్ధంలో పాల్గొనడం వల్ల తమకేమీ లాభం కలుగదని వారు భావించారు.

పాల్గొన్నా తమ దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందనే గ్యారంటీలేదు. అందువల్లనే యిప్పటికూడా పసిఫిక్కుయుద్ధం శీఘ్రకాలంలో ముగియడంలేదు. కష్టాలెక్కువౌతున్నాయి. చనిపోయే బ్రిటిష్ సైనికులసంఖ్య, అమెరికా సైనికులసంఖ్య ఎక్కువౌతోంది.

అందువల్ల, మనమిక ముందు నెరవేర్చవలసిన కర్తవ్యం ఏమిటి ?

భారత స్వాతంత్ర్యాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించేవరకు మనం ఎడతెగని పోరాటం సాగించాలి. ఈ కోర్కెను నేను అత్యధిక సంఖ్యాకులైన బ్రిటిష్ ప్రజలంతా బలపరుస్తున్నారు. ఈ పోరాటంలో మనం కొన్ని ముఖ్యమైన విషయాలపై దృష్టిని కేంద్రీకరించి పనిచేయాలి. మొదటిది, భారత ప్రజా ప్రతినిధులతో కూడిన జాతీయప్రభుత్వాన్ని స్థాపించడానికి బ్రిటిష్ పాలకవర్గం పూనుకోవాలి. గాంధీజీ సామరస్యచేసిన ప్రకటన ఆధారంపై కాంగ్రెసు - బ్రిటిష్ ప్రభుత్వం రాజీ చేసుకోవాలి. జైళ్లలో నిర్బంధించబడియున్న కాంగ్రెసు, ఇతర రాజకీయ ఖైదీలందరినీ విడుదలచేయాలి. కరువుబాధితులకు సరియైన ప్రజలకు సహాయం చెయ్యాలి. తిరిగి కరువు రాకుండా ఏర్పాట్లు చెయ్యాలి. ఇండియాను యుద్ధానంతరం పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికిగాను పారిశ్రామిక నిపుణులు తయారుచేసిన ప్రణాళికను సానుభూతితో ఆలోచించాలి.

అది ఆచరణలోకి రావాలంటే, కాంగ్రెసు 1938 లో ఏర్పరచిన "నేషనల్ ప్లానింగ్ కమిషన్" చేసిన సూచనల నంగీకరించవలసి యుంటుంది. అంటే, భారత జాతీయప్రభుత్వానికే కీలకస్థానాలపై పెత్తనం ఉండాలి; వ్యక్తులకుండకూడదు. పెద్దపెద్ద జమీందార్ల అధికారాన్ని ఉడబెరకాలి రైతుల ఋణభారాన్ని నిర్మూలించాలి. కార్మికులకు కనీసజీతాలుండాలి ఇందుకు కావలసిన పెట్టుబడి అంతా శక్తిగల సంపన్నులనుండి రాబట్టాలి. షావుకార్ల లాభాలకు కొన్ని హద్దులు నిర్ణయించాలి. ఉన్నతోద్యోగుల జీతాలకుకూడా హద్దులుండాలి. ప్రజావసరాలకు యెక్కువప్రాధాన్యత చూపాలి.

ఈ కార్యక్రమం అంతా అమల్లోకి రావాలంటే, భారతీయుల చేతుల్లోనే రాజ్యాధికారం ఉండాలి. భారతీయులచే ఎన్నుకోబడు ప్రజాప్రభుత్వంతప్ప మరొకటి దీన్ని నెరవేర్చలేదు.

ఇట్టి విధానం వల్లఅపూర్వమైన మార్పు కలుగుతుంది. ఇండియా - బ్రిటన్ దేశాలమధ్య అనేక సంవత్సరాలుగా ఉన్న సంఘర్షణ, ద్వేషాగ్ని ఒక్కసారి మాయమవుతాయి. ప్రపంచంలో మనకు గౌరవ ప్రతిష్ఠలుంటాయి. అనేకవేలబ్రిటిష్ సైనికుల్ని మనం భారతదేశంలో అట్టిపెట్టనవసరంలేదు. భారతదేశ ఆర్థికాభివృద్ధి మన ఉభయదేశాల అన్యోన్య సహకారంపై ఆధారపడి ఉంటుంది. అనేక కొత్తరైల్వే మార్గాలు, నౌకాదళం, హార్బర్లు, రోడ్లు, కట్టవలసియుంటుంది. వ్యవసాయాభివృద్ధికి యంత్రసహాయం అవసరమవుతుంది. కొత్తగా కొన్ని లక్షలయిళ్లు, అనేకవేల స్కూళ్ళు, ఆసుపత్రులు, ఆరోగ్యసదనాలు, కావలసివస్తాయి. కొత్త పరిశ్రమలకు ఫ్యాక్టరీలెన్నో కట్టవలసియుంటుంది. ఈ పునర్నిర్మాణ కార్యక్రమం అంతా పూర్తిఅయిననాడు 40 కోట్లమంది భారతీయుల కొనుగోలుశక్తి అనేకరెట్లు ఎక్కువౌతుంది. అప్పుడు మన పారిశ్రామిక వస్తువులకు కూడా మార్కెట్ లభిస్తుంది.

నిరంకుశవిధానంవల్ల యిదంతా సాధ్యపడదు. భారతీయుల స్వతంత్ర హోదాను మనం గుర్తించి, సమానప్రతిపత్తితో మెలగవలసియుంటుంది. సోదరులవలె, యిచ్చి పుచ్చుకునే విధానం అవలంబించవలసి యుంటుంది.

రాజకీయంగాకూడ అనేకక్రొత్తమార్పులు తీసుకురావాలి. అక్కడి ప్రజల పౌరసత్వపు హక్కులపై యివ్వమున్న ఆటంకాలన్నీ పూర్తిగా తొలగిపోవాలి. వాక్స్వాతంత్ర్యం, సభా స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, నెలకొల్పబడాలి. జాతివిచక్షణను రూపుమాపాలి, వయోజన వోటింగుపద్ధతిని గుర్తించి, ప్రజాప్రాతినిధ్య సంస్థలకు పూర్తిగా ప్రోత్సాహమియ్యాలి. పిల్లలకు నిర్బంధ విద్యను గరపాలి. విద్యావిధానాన్ని విస్తృత మొనర్చాలి, వృత్తివిద్యలకు తోడ్పడాలి. కార్మికులకు కనీస జీవితపరిమాణం కల్పగలేయాలి. ఈ దృక్పథంతో మనం పనిచేస్తే మన ఇంజనీరింగ్ పరిశ్రమ, మన నౌకాపరిశ్రమ, మన మోటారు పరిశ్రమ, మన బట్టల పరిశ్రమ కూడా బాగా అభివృద్ధి అవుతాయి. వలసదేశాల తేయాకు, రబ్బరు, పత్తి, అనపనార, బియ్యం, పప్పు మొదలైనవాటిల్లో కూడా మనకొంత భాగం లభిస్తుంది.

దోపిడీవిధానం మనకే నష్టం :

వలసదేశాల పరిశ్రమలు యీ విధంగా అభివృద్ధి చేయబడ్డంవల్ల మన పరిశ్రమలకు పోటీ ఎక్కువౌతుందని కొందరు భావించవచ్చు. అట్టి అనుమానానికి ఆధారంలేదు. ఎందువల్లనంటే, గుత్తవ్యాపారస్తుల దోపిడీ అంతరించిననాడు మన ప్రజాప్రభుత్వానికి - వలసదేశాల ప్రభుత్వాలకూ మధ్య చక్కని అన్యోన్యత ఏర్పడుతుంది. ఏ దేశములో కార్మికుల జీతాలు తక్కువగా ఉన్నప్పటికీ, యితర దేశాల కార్మికుల కది నష్టం. ఏ దేశంలో యజమానుల దోపిడి ఎక్కువగా ఉన్నా, యితర దేశాల కార్మికులకు నష్టమే. ఈ విషయం సాధారణంగా అందరికి తెలిసిందే. వెనుకబడ్డ దేశాల్లో వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధిచెందితే, అక్కడి రైతుల జీవిత పరిమాణం, కార్మికుల జీతాలు ఎక్కువౌతాయి. అంతేకాదు, కొత్త యంత్రాలు, కొత్త మార్కెట్లుకూడా కావలసివస్తాయి. మన ఇంజనీరింగ్ నిపుణులు, శాస్త్రపరిశోధకులు, ఎందరో కావలసివస్తారు. వలసదేశాలకు సహాయంచేయడంవల్ల మనకే లాభమే కలుగుతుంది. రష్యాలో విప్లవం జరిగిన మొదటి రోజుల్లో, అనేకమంది బ్రిటిష్ - అమెరికన్ నిపుణుల్ని రష్యా తెచ్చుకుంది. అందువల్ల మనకేమైనా నష్టం కలిగిందా ? లేదు. పైగా, సోవియట్ ప్రజలు తాము సంపాదించుకున్న పారిశ్రామిక బలంతో ఫాసిస్టుల ప్రపంచాధిపత్యపుప్లానును తలక్రిందు చేశారు.

భారతదేశంవంటి దేశాలు ఐశ్వర్యంతో అభ్యున్నతిని పొందకపోతే, మనం కూడా అణగిపోయి ఉండాలి. అయితే, అట్టి నూతన వ్యవస్థ సాధ్యంకావాలంటే, గుత్తవ్యాపారస్థుల పెత్తనం తొలగిపోవాలి. మానవకోటి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కలిగియుండాలి. ఒక్కసారి మనం సోవియటువైపు దృష్టి నిగిడించి చూదాం. పాతికసంవత్సరాల క్రితం జారిస్టు సామ్రాజ్యవాదుల యినుపపంజెల్లలో నలిగి కృశించే వలసదేశాల ప్రజల్ని సోవియటు ప్రభుత్వం ఆర్థికంగాను, రాజకీయంగాను, వైజ్ఞానికంగాను ఎంత అభివృద్ధి చేసిందో చూడండి. అవి కూడా మొదట్లో బ్రిటిష్ సామ్రాజ్యంక్రింద ఉన్న వలసదేశాల మాదిరిగానే హీనాతి హీనమైన స్థితిలో ఉండేవి. కాని, ఇప్పుడో ? వరుసపోడాతో, అతివేగంగా, ముందుకు పెరుగుతున్నాయి. అభేద్యమైన ఐక్యతతో ఫాసిస్టు రాక్షసుల్ని చీల్చి చెండాడుతూ, సోవియట్ ప్రభుత్వాన్ని యినుపకోటలై రక్షిస్తున్నాయి.

ముస్లింలీగు ముస్లింల స్వాతంత్ర్య వాంఛను ప్రకటిస్తూంది

— పుచ్చలపల్లి సుందరయ్య

ఆంధ్రదేశమంతా నవంబరు 7 నుండి 14 వరకు ఐక్యతావారాన్ని జరుపవలసినదిగా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది. ఈ సందర్భాననే, ఉభయగోదావరులలో 8 నుండి 20 వ తేదీ వరకు ఏలూరు, భీమవరం, పోడూరు, నిడదవోలు, పెనుగొండ, పెదపాడులలోను, రాజమండ్రి, అంతర్వేదిపాలెం, ముంగండ, మండపేట, గొల్లప్రోలులలోను బహిరంగ సభలలో ఉపన్యసించాను. స్థానిక కాంగ్రెసు వాదులతోను, జిల్లా కాంగ్రెసు నాయకులతోను, ఏలూరు, పాలకొల్లు, నిడదవోలు, అంతర్వేదిపాలెంగ్రామాలలో కలిసి చర్చించడానికి అవకాశం కల్గింది.

ఉపన్యాసాల సారాంశం

ప్రతిచోటా, నా ఉపన్యాసంలో ఈ క్రింది విషయాలను వ్యక్తపరచడానికి ప్రయత్నించాను. ప్రస్తుతం మన దేశంలోను, విదేశాలలోను వ్యాపించియున్న కరువుకాటకాలు, అంటువ్యాధులు, మన ప్రజలు స్థానికంగా లోనవుతూన్న అనేక అసౌకర్యాలను గూర్చి తెలియ జెప్పేవాడిని. వీనివల్ల మన జాతి ఏరీతిగా క్రుంగిపోతూఉందో వర్ణించి, స్వాతంత్ర్యం వెంటనే సంపాదించాలనిన అవసరం నొక్కి చెప్పేవాడిని. సోవియటు రష్యాలో 27 సంవత్సరాలక్రింద మనలాగనే వెనబడిఉన్న ప్రజలు తమ కూలీ రైతు రాజ్యాన్ని, ప్రజారాజ్యాన్ని స్థాపించుకున్న విమ్మట నేడెట్టి సౌకర్యా లనుభవిస్తున్నారో చెప్పేవాడిని. ఇంకా, నా ఉపన్యాస సారాంశం యిది : సోవియటు రష్యాను ఓడించి ప్రపంచాధిపత్యం సంపాదించాలని పైకివచ్చిన నాజీలను, సోవియటురష్యా ఓడించి ప్రపంచ ప్రజల స్వాతంత్ర్యాన్ని కాపాడింది. యూరపులో ప్రజలరాజ్యాలుఏర్పడుతున్నాయి. సోవియటుతో స్నేహంగా ఉండే ప్రజల రాజ్యాలు అవి. తమ దేశాలలో, తమ్ము జర్మనీకి అమ్మిన పెట్టుబడిదారుల ఆధిపత్యం లేకుండాచూడాలన్న రాజ్యాలు అవి. స్వతంత్రమైనా, ప్రజాతంత్ర మైనాకూడ రాబోతుంది. దీనితో ఇంగ్లీషు సామ్రాజ్య ప్రభుత్వం బలపడడంలేదు. బలహీనపడుతూఉంది మన దేశంలో కూడ కాంగ్రెసు - ముస్లింలీగు కలసి పనిచేస్తే సంపూర్ణస్వాతంత్ర్యాన్ని స్థాపించుకోవచ్చును.

ముస్లింలీగ్ చరిత్ర

కాంగ్రెసు ప్రజాసామాన్యంలో, ముస్లింలీగ్ స్వాతంత్ర్య సంస్థకాదనే దురభిప్రాయం ఉంది. దీనిని పోగొట్టడానికి కాంగ్రెసు పుట్టినప్పుడు ఏవిధంగా భారతీయుల చిన్న చిన్న కోర్కెలను పెటిషనులద్వారా తెలియజేస్తూ, అది బలపడేకొద్దీ, ప్రజాసామాన్యంలోకి చొచ్చుకపోయేకొద్దీ, సంపూర్ణస్వాతంత్ర్యం, కాన్స్టిట్యుయంటు అసెంబ్లీద్వారా నిర్ణయించబడే ప్రజాస్వామికరాజ్యం (డిమోక్రటిక్ స్టేటు) తన ఆదర్శమని ప్రకటించిందో, వివరించి చెప్పాను. అదేరీతిగ ముస్లింలీగు కూడ, ముస్లిం ప్రజల చిన్న చిన్న హక్కులతో ఆరంభించి, నేడు ముస్లిముల సంపూర్ణ స్వాతంత్ర కోర్కెను, పాకిస్తాన్ కోర్కెను కోరుతూ ఉందని చెప్పాను. పాకిస్తాను కూడ అచ్చటి ప్రజలందరూ, ఏమతానికి కులానికి చెందినా, వారు ఎన్నుకొనిన కాన్స్టిట్యుయంటు అసెంబ్లీ (ప్రజాపరిషత్తు) వల్ల నిర్ణయించబడే రాజ్యాంగం కల్గింఉంటుందనే జిన్నా ప్రకటనను తెలియజెప్పాను. కాంగ్రెసు - ముస్లింలీగులు 1916 లక్నోసమావేశంలోను, 1920 ఖిలాఫతు వుద్యమ సందర్భాన, 1927 సైమను కమీషను బహిష్కరణ సందర్భాన, 1937 లో ఎన్నికల సందర్భాన ఎట్లు కలసి పనిచేశాయో చెప్పి, కాంగ్రెసు స్వాతంత్ర్యపోరాటంకోసం, ముస్లింలీగుతో సఖ్యపడడానికి ఎప్పటి కప్పుడు చేసే ప్రయత్నాలను వివరించాను. నేను కాంగ్రెసు - ముస్లిములీగులమధ్య ఒకరిపై ఒకరికి ఉన్న అనుమానాలు పోయి, రెండూ స్వాతంత్ర్య సంస్థలుగా గుర్తించినపుడే ఐక్యత కుదురుతుందని చెప్పాను.

ప్రశ్నలు - అనుమానాలు

సైదిసైలుకు జిన్నాఎందుకుఅంగీకరించడు? అది ప్రజాతంత్రయుతమైన వినాదామే కాదా?

జిన్నా ఆరు రాష్ట్రాలు పూర్తిగ కోరుతున్నాడే ; సరిహద్దుల సమస్య ఏరీతిగ పరిష్కారమవుతుంది ?

దేశరక్షణ, విదేశ వ్యవహారాలు, దేశీయ వ్యాపారం, రైలు సౌకర్యాలు వీనినిగూర్చి జిన్నా ముందుగా అంగీకరించకపోవడం, అతని దురుద్దేశంగాక మరేమిటి ?

ఇవి సామాన్య ప్రశ్నలు; అనుమానాలు. ఒక సుప్రసిద్ధ కాంగ్రెసువాది అడిగిన ప్రశ్న యిది : "వేయి సంవత్సరాలుగ ముస్లిములు, హిందువులపై పెత్తనంచేస్తూవచ్చారు, ఏ సరిహద్దులగుండా వారు మన దేశంపైకి దండెత్తి వచ్చారో ఆ సరిహద్దులను వారి కిచ్చివేయమనడం, తిరిగి వారికి మన జుట్టు అందియ్యడమే. అలాంటి పరిస్థితులకన్నా, మనకు స్వాతంత్ర్యం రాకపోయినా మంచిదే" అన్నాడు. ముస్లింలీగుపైన, ముస్లిము ప్రజలపైన ఉన్న అనుమానం ఎంతదూరం తీసుక వెళ్ళిందో చూడండి. ఐక్యతావార ప్రచారం, నా ఉపన్యాసాలు, వారిని "ఐక్యతవస్తే మంచిదే," అనేవరకు తెచ్చాయి. కాని జిన్నా ఇప్పటి నాయకత్వం ఉన్నంతకాలం వస్తుందనే నమ్మకం వారికింకా రాలేదు. చాల మంది ప్రజాసామాన్యాన్ని, కాంగ్రెసువాదులను ఆలోచించేటట్లు చేయగలిగాం. రాజమండ్రిలో ఒక ఉపాధ్యాయుడిలా అన్నాడు : "జిన్నాగారితరపున వకాల్తా బాగా తీసుకున్నావు. అయితే జిన్నాతరపున నీవుచేసిన వాదన దురదృష్టవశాత్తు సబబుగా కనపడుతోంది. అనుమానాలుతీర్చి, జిన్నాకోరేది న్యాయమైనదని రుజువుచేసేదిగా ఉంది" అన్నాడు.

మన కాంగ్రెసువాదులలో కొంతమందికి ముస్లింలీగుమెడల ముస్లిం ప్రజలందరికి నమ్మకంలేదని ఒక వెర్రి అభిప్రాయంఉంది. ముస్లింలీగు చాల బలహీనంగానున్న మన ఆంధ్రలోనే ముస్లింలకు జిన్నామీద, ముస్లింలీగుమెడల ఎంత గాఢాభిమానముందీచూస్తే, ఈ తప్పుడభిప్రాయాన్ని మానుకొంటారు. నేను ఉపన్యసించిన ప్రతి మీటింగులోను ముస్లిం యువకులు, ముస్లిం ప్రజలు కొద్దిమందే వచ్చారు. కాని వారు కొనవరకు ఉండి ముస్లింలీగు చరిత్ర కాంగ్రెసు-లీగు ఐక్యతగూర్చి చెప్పినప్పుడు వారి సంతోషానికి అంతులేదు; "ఖుల్లంఖుల్లా బోలేహై" తమ స్వాతంత్ర్యకోర్కెను చక్కగావివరించి చెప్పుతున్నానని ఆనందించేవారు. ఐక్యతావారంలో జిన్నాసాహెబు బొమ్మను గాంధిజీ బొమ్మతోబాటు ఊరేగించినపుడు, వర్షపుజాము ముస్లింలు ఊరేగింపునుఅవి, తమ సంతోషాన్ని వెల్లడించారు, దీనిని గూర్చి వింటే, జిన్నాఅన్నా, ముస్లింలీగు అన్నా, ముస్లిములకు, గాంధీమహాత్మునియెడల మనకందరికీ ఎంత గౌరవభావం ఉందో అంత గౌరవభావమూ ఉందని తెలుస్తుంది.

కాంగ్రెసు - కమ్యూనిస్టు సంబంధాలు

అన్నిటిఎన్న ప్రధానసమస్యగా ఐక్యతా వారంలోనూ, నా పర్యటనలోను ఎదుర్కొన్న సమస్య కాంగ్రెసు - కమ్యూనిస్టు ఐక్యత.

ఆగస్టు తీర్మానానికి వ్యతిరేకంగా పని చేశారు కాబట్టి, కాంగ్రెసులో కమ్యూనిస్టు లుండకూడదు.

యుద్ధానికి అనుకూలంగా పని చేశారు కాబట్టి, కాంగ్రెసులోకమ్యూనిస్టులుండకూడదు.

ఇది ప్రజాయుద్ధం అన్నారు కాబట్టి, కాంగ్రెసులో కమ్యూనిస్టు లుండకూడదు.

వేరే ఒకపార్టీ ఉన్నప్పుడు, కాంగ్రెసులో ఉండాలనిన అవసరమేమిటి ? కాంగ్రెసుపేరు పెట్టుకొని బలపడడానికి సమయం వచ్చినప్పుడు కాంగ్రెసునే బలహీనపర్చి, కాంగ్రెసు తీర్మానాలకే వ్యతిరేకంగా పనిచేయడానికి, ఈ ఎత్తువేశారు. కాబట్టి కమ్యూనిస్టులు కాంగ్రెసులో ఉండకూడదు

కాంగ్రెసులో కమ్యూనిస్టులు నాలుగణాల సభ్యులుగాకూడ ఉండకూడదు. ఆ సభ్యులు కమ్యూనిస్టులతో కలసి, ఏ సంఘంలోకూడ పని చేయకూడదు. పోటీసంఘాలు పెట్టి, ప్రజలలో చీలికలయినా తెస్తాంగాని, కమ్యూనిస్టులతో కలసి ప్రజల సమస్యలపైనయినా కలసి పనిచేయకూడదంటూ ప్రచారం.

ఈవ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కొంటూ, కాంగ్రెసు-కమ్యూనిస్టు ఐక్యతయే, ఆంధ్రలో మన ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, ఆంధ్రజాతి భవిష్యత్తుకు, భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్రులు ఇంకా ఎక్కువ ప్రముఖ పాత్రవహించడానికి, పునాది అని వివరిస్తూవచ్చాను

మేము, ఆగస్టు తీర్మానంలోని సత్యాగ్రహ క్లాజును వ్యతిరేకించాం. యుద్ధానికి వ్యతిరేకంగా చేస్తామని మన ప్రజలూ, ప్రపంచ ప్రజలూ దానివల్ల అర్థం చేసుకుంటారు. మిత్రమండలి విజయాన్ని ఒక ప్రక్క కోరుతూ, రెండవవైపు యుద్ధానికి వ్యతిరేకంగా అభిప్రాయం కలిగేతీర్మానంచేయుట పరస్పర విరుద్ధం. అంతేగాక, ఈసత్యాగ్రహ క్లాజును అవకాశంగా తీసుకొని, ఇంగ్లీషు ప్రభుత్వం కాంగ్రెసు నాయకులను అరెస్టు చేసినపుడు, మన ప్రజలు యుద్ధానికి వ్యతిరేకంగా విధ్వంసక చర్యలకు దిగారు. ప్రపంచ ప్రజలలో కాంగ్రెసు జపానుకు అనుకూల సంస్థ అని సామ్రాజ్యవాదులు ప్రచారం చేశారు. యీ రెంటినీ మేము వ్యతిరేకించి ప్రచారంచేశాం. మహాత్మాగాంధీ, కాంగ్రెసు వర్కింగుకమిటీ విధ్వంసకచర్యలు కాంగ్రెసు కార్యక్రమం కాదని ప్రకటించారు. ఆగష్టు తీర్మానానికి పెడర్థాలువిని తప్పుడుమార్గాన పోయే ప్రజలకు సరియైన కాంగ్రెసు మార్గాన్ని తెలియజెప్పటం కాంగ్రెసుకు వ్యతిరేకం ఎట్లవుతుంది ?

ఎందువల్ల ప్రజాయుద్ధం ?

యుద్ధం ప్రపంచమంతా వ్యాపించినపుడు తటస్థంగా ఉండడమంటే, ఏమీ చేయకుండా కూర్చోవడం, దానితో స్వరాజ్య మురాదు, యుద్ధానికి వ్యతిరేకంగా పనిచేయడమంటే, ప్రపంచ ప్రజలకు వ్యతిరేకంగా, జపాను జర్మను ఫాసిజానికి అనుకూలంగా, పని చేయడంఅవుతుంది. అందుచే యుద్ధప్రయత్నాలను బలపర్చడంద్వారానే మన ప్రజలను బలపర్చుకొని, స్వాతంత్ర్యం కోసం పనిచేయడమవుతుంది వేరేమార్గం లేదు. అందుచేతనే యుద్ధప్రయత్నాలను బలపర్చుతూ వచ్చాం.

ఈ యుద్ధంలో పాల్గొనడం వల్లనే ప్రజల స్వాతంత్ర్యానికి దారితీస్తుంది కాబట్టి, ఇది ప్రజల స్వాతంత్ర్య యుద్ధం అన్నాము. దురదృష్టవశాత్తు ప్రజలందరూ దీనిని తమ యుద్ధంగా గుర్తించడంలేదు. ప్రజానాయకులు ఈ యుద్ధాన్ని నడుపుటలేదు. ఆ దృష్టితో చూస్తే, ఇది ప్రజాయుద్ధం కాదు, కాని ప్రజల స్వాతంత్ర్యానికి దారితీసేయుద్ధం కాబట్టి ఇది ప్రజాయుద్ధం అన్నాం.

బోసు, కాంగ్రెసు సోషలిష్టుపార్టీ, రంగా గ్రూపు, జపాను మనదేశంమీదికి వస్తేనే స్వాతంత్ర్యం వస్తుందని, దానికోసం విధ్వంసకచర్యలు సాగించాలని ప్రచారంచేశారు. కాబట్టి వారిని పంచమాంగదళమని విమర్శించాం. వారితోజాన ఆకార్యక్రమంతప్పని ప్రజలకోసం పనిచేయదలచితే, ప్రజలకు లాభకరమయిన సమస్యలపై వారితో కూడ కలసి పనిచేయడానికి మేము తయారే.

మా కాంగ్రెసు చరిత్ర

మేము కాంగ్రెసులో పనిచేస్తూ 1930-32 లలో జైళ్ళకు వెళ్లాం, జైళ్లలో సోవియటు ప్రజారాజ్యాన్ని గూర్చి చదివాం. అలాంటి రాజ్యం మన దేశంలో కూడ రావాలంటే కమ్యూనిస్టుపార్టీని ఏర్పరచి పనిచేయాలను కున్నాం. అలాంటి రాజ్యం మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన విమ్మటనే వస్తుంది. కాబట్టి కాంగ్రెసుబలపర్చాలని, కాంగ్రెసును మారుమూలల గ్రామాలకుకూడా తీసుకవెళ్లాలని, పనిచేశాం. కాంగ్రెసును బలపర్చడానికి రైతు, కూలీ, విద్యార్థి, యువజన స్త్రీసంఘాలు పెట్టి పనిచేయాలని పూనుకున్నాం. ఆ రోజులలో కాంగ్రెసునాయకులు వీటి ఆవశ్యకతను గుర్తించలేదు అందుచేత మేము, మాతో ఏకీభవించిన కొద్దిమంది కాంగ్రెసువాదులు మాత్రమే కలసి పనిచేశాం. ఈరోజున ఇట్టి సంఘాల ఆవశ్యకతను గుర్తించిన కాంగ్రెసువాదులుకూడవచ్చి ఆసంఘాలలో పనిచేయాలిగాని, వేరే సంఘాలు పెట్టడం ప్రజలలో చీలికలు తేవడమే. కాంగ్రెసు బలంగాఉన్న ప్రాంతాలలోనే కమ్యూనిస్టులుకూడ బలంగా ఉన్నారు. కాంగ్రెసు భారతదేశ స్వాతంత్ర్యం కోసం పనిచేసే పార్టీలన్నిటిని, వివిధ రాజకీయ ధోరణులు కలవారిని కలిపి నడిపే పెద్దస్వాతంత్ర్య సంస్థ కాంగ్రెసు ఆ రీతిగానే గత 60 ఏండ్లుగా బలపడుతూ వచ్చింది. ఇప్పుడు స్వాతంత్ర్యంకోసం పనిచేస్తూ, కాంగ్రెసులో ఒకముఖ్యభాగంగాఉన్న కమ్యూనిస్టులను కాంగ్రెసునుండి తొలగించడం అంటే, కాంగ్రెసు ఉద్యమాన్ని బలహీనపర్చడంగాకమరేమీకాదు. కాంగ్రెసులోఉన్నా, లేకపోయినా, ప్రజలలో కమ్యూనిస్టులు పని చేస్తూ ఉన్నంతకాలం బలహీనపడము. అయితే, మన ప్రజల సమస్యలు పరిష్కరించబడాలంటే, మన స్వాతంత్ర్యోద్యమం ముందుకు పోవాలంటే, (మిగతా 8వ పేజీలో)

(1 వ పేజీ తరువాయి) దొంగవ్యాపారాన్ని నిర్మూలించాలి. నేరస్థుల స్టాకులను, దొంగతనంగా వారు ఆర్జించిన ధనాన్ని లాక్కోవాలి. స్థానికసంస్థలలో ఎన్నికను వయోజన వోటింగు పద్ధతి ప్రకారం జరగాలి.

ఈ ప్రణాళిక, కరాచీ కాంగ్రెసు (1931) లో ఆమోదింపబడిన "ప్రాథమికహక్కుల" తీర్మానాన్ని జ్ఞప్తికి తెస్తోంది. 1937 అసెంబ్లీ ఎన్నికలలోకూడా కాంగ్రెసు యిట్టి ప్రణాళికతోనే ప్రజలయెదుట నిలబడింది. కాంగ్రెసు ప్రజా వాంఛలను ప్రకటించడంద్వారా ఎలా ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ పెంపొందిందో, అలాగే ముస్లింలీగ్ కూడా ప్రజాకార్యక్రమం తీసుకొని, ప్రజల విశ్వాసంతో బలీయమైన సంస్థగా అభివృద్ధి అవుతోంది. అంతేకాదు, ముస్లింల సామ్రాజ్య వ్యతిరేక ఆశయాలను ముస్లింలీగ్ చక్కగా ప్రతిబింబిస్తోంది.

పంజాబ్ లీగ్ నాయకులు చేతలలోకూడా తమ ఆశయాలకు అనుగుణ్యమైన రీతిని అనుసరిస్తున్నారు. యూనియనిస్టు మంత్రివర్గపు హయాంలో పందలకొద్దీ కాంగ్రెసువాదులు డిటెన్యూలుగాను, రాజకీయ ఖైదీలుగాను, నిర్బంధింపబడియున్నారు. వారి విముక్తికై లీగ్ నాయకులు బ్రహ్మాండమైన ఆందోళన ప్రారంభించారు. ఈ నెల 23 వ తేదీని లాహోరు బహిరంగ సభలో ముస్లింలీగ్ ఎం. ఎల్. ఏ.లు. కాంగ్రెసు ఎం.ఎల్.ఏ.లు. కలిసి పంజాబ్ కాంగ్రెసు డిటెన్యూల విముక్తిని కోరుతూ ఉపన్యాసాలిచ్చారు. ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింపబడింది. గులాం మొహియుద్దీన్‌గారు ఉపన్యసిస్తుంటే, ఒకరు "ముస్లింలీగ్ అధికారంలోఉన్న సరిహద్దురాష్ట్రంలో కూడా కాంగ్రెసు డిటెన్యూల విముక్తికై లీగ్ ఆందోళన చేస్తుందా?" అని ప్రశ్నించారు. దాని కాయన ఇలా జవాబు చెప్పారు: "తప్పకుండా చేస్తుంది. ముస్లింలీగ్ సరిహద్దురాష్ట్రంలోను, ప్రజలవారి స్వాతంత్ర్యంకోరకు, పనిచేస్తుంది."

బెంగాల్‌లో 5 లక్షలమంది లీగ్ సభ్యులు

ముస్లింలు మెజారిటీగాఉన్న మరొక రాష్ట్రం బెంగాల్. అక్కడ ఈయేడు 5 లక్షలమంది ముస్లింలీగ్‌లో సభ్యులుగా చేరారు. బెంగాల్‌లో యింతమంది సభ్యులు ఏ సంస్థలోనూ యింతవరకు చేరలేదట. ఈనెల 18వ తేదీని రాష్ట్రముస్లింలీగ్ కౌన్సిల్ కలకత్తాలో సమావేశమైనప్పుడు అన్నిజిల్లాలనుంచి సుమారు 800 మంది ప్రతినిధులు వచ్చారు. ప్రధాన కార్యదర్శి అబుల్‌హాషీమ్ తన వార్షికనివేదికలో యిలా చెప్పారు: "ముస్లింలీగ్ ప్రజాసామాన్యంలో, వేళ్లూను కొద్దీ, దానంతట అదే అభివృద్ధి అవుతూంది. అనేకమంది యువకులు ముస్లింలీగ్ ప్రచారకులుగా ముందుకొస్తున్నారు. తమ కాలమంతా దానికి వినియోగిస్తున్నారు. మనలో అనేకమందికి పాకిస్తాన్ అంటే అస్పష్టమైనజాతీయ స్వాతంత్ర్యవాంఛగా భావిస్తున్నారేగాని, దాని స్పష్టమైనస్వరూపం ఎలాఉంటుందో, ఎలా ఉండాలో, చాలమందికి తెలియదు. సహామ్మదీయేతరులలో చాలమందికి పాకిస్తాన్ అంటే, ఆగ్రహంతెచ్చే ఒక ముస్లింరాజ్యాంగం. ఇట్టి అపోహలు పారదోలడాని కొక సమగ్రమైన ప్రణాళిక అవసరం. అందుకే ధైర్యంగా కొన్ని అంశాలను స్పష్టీకరించవలసి యున్నది."

ప్రతినిధుల్లో ఒక ముఠా సంస్కరణాగ్రహాలనీని బలపరచే మితవాదులు. మరొకముఠా [illegible]. ఈ రెండుముఠాల మధ్య అభిప్రాయభేదాలు ఏ [illegible] దారితీస్తాయని లీగ్ శత్రువులెంతో ఆశించారు. [illegible]. అలాంటిదేమీ జరగలేదు. ఉభయపక్షాలవారు వర్కింగ్ కమిటీ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంయుక్తపరగణాలలో లీగ్ విజయాలు

పంజాబ్, బెంగాల్ రాష్ట్రాలవలె సంయుక్తపరగణాలు ముస్లిం మెజారిటీ రాష్ట్రం కాకపోయినా, అక్కడి ముస్లిం ప్రజాసామాన్యం [illegible] విశ్వాసాన్ని లీగ్ చూరగొంది. ఈమధ్య రాష్ట్రమంతటా మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. ముస్లిం వోటర్లు ముస్లిం అభ్యర్థులకే వోటువేసే పద్ధతి ప్రకారం ఎన్నికలు జరిగాయి పట్టణాలలోను అన్ని ముస్లిం స్థానాలకు లీగ్ అభ్యర్థులు అత్యధికసంఖ్యాకవోట్లతో ఎన్నుకోబడ్డారు. మోమిన్లు, జమియత్-ఉలేమాలు. మజ్లిసు [illegible] సిప్పటికీ ఓడిపోయారు. వీరిలో కొంతమందికి ఒకే [illegible] వోటువచ్చిన సందర్భాలున్నాయి. కొందరికి అసలే [illegible] లేదు. దీన్నిబట్టి ముస్లింలీగ్ అత్యధికసంఖ్యాకులైన ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తోందని స్పష్టమవుతూంది.

పంజాబ్ ప్రణాళిక. బెంగాల్ (మిగతా చివరికాలంలో)

★ యుద్ధసమీక్ష

జర్మనీపై ఆఖరిదెబ్బతీయడానికి సర్వసన్నాహాలు

పశ్చిమ యూరప్‌లో మిత్రసైన్యాలు విజయపరంపరలు సాధించాయి. డచ్ సరిహద్దునుండి, స్విజర్లండు సరిహద్దువరకు 500 మైళ్ళ పొడవున, కొత్తగా మిత్రసైన్యాలు దాడి తీశాయి. ఒక బ్రిటిషుసేన, క్రొత్తగా ఏర్పడిన ఫ్రెంచిసేన, మరినాల్గు అమెరికన్ సేనలు జర్మనీ సరిహద్దుపైకి బంధించాయి. దాదాపు పదిలక్షలసైనికులు దాడిలోపాల్గొంటున్నారు. ఒక్క సేనతప్ప దాదాపు అన్నీ జర్మనీ సరిహద్దుపైననే యుద్ధం చేస్తున్నాయి. సరిహద్దు సమీపంలోని కొన్ని ముఖ్యపట్టణాలు మిత్రసైన్యాల వశమయ్యాయి. ఈ ప్రాథమిక విజయాలు, మున్ముందు సోవియటుసేనలతో సంయుక్తంగా సాగించే అంతిమదాడికి సహాయపడగలవు.

యూరప్‌లో యిప్పుడు శీతాకాలపు దాడికి. సోవియటు బ్రహ్మాండ సన్నాహాలు చేస్తోంది. ఏ క్షణమైనా ఈ దాడి ప్రారంభం కావచ్చునని విమర్శకులు అంటున్నారు. 52 సోవియటు డివిజన్లు బాల్టిక్‌ప్రాంతంలో కేంద్రీకరింపబడి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవలగా రెడ్‌ఆర్మీ రీగా అఖాతంలో ఉన్న ఓజెల్‌ద్వీపంనుండి శత్రువులను తరిమివేసి చెప్పింది. దానితో ఇస్తోనియా రిపబ్లికుకు పూర్తి విముక్తి లభించింది. బాల్టిక్ తీరంలో మిగిలియున్న 30 జర్మను డివిజన్లను తుడిచి పెట్టే పని యిక ఇంకెంతో దూరానలేదు.

ఇటు హంగరీలో మార్షల్ మాలినోవ్‌స్కీ విజయాలను సాధిస్తూ పురోగమిస్తున్నారు. బుడాపెస్టుకు మూడు దిశలుగా రెడ్‌ఆర్మీ కమ్ముకువస్తోంది. బుడాపెస్టులో జర్మనులు ఇళ్ళను కూల్చివేస్తున్నారని ఒకవార్త. దానిని బట్టి బుడాపెస్టులో ఎర్రపతాకం ఎగరడానికి యింకెన్నాళ్ళో పట్టదు. హంగరీలోని ఈ విజయాలు, ఆస్ట్రియా ముఖ్యపట్టణమైన వియన్నామీదకు, దక్షిణజర్మనీమీదకు పోవడానికి రహదారిని ఏర్పరుస్తున్నాయి.

ఉత్తరహంగరీ నుండి సోవియట్ సేనలు జకొస్లోవేకియాలోకి ప్రవేశించాయి. కొన్ని పట్టణాలను పల్లెలను చెర విడిపించాయి. యుగోస్లావియాలో సగభాగం (మాసిడోనియా అంతా) నాజీల చెరనుండి తప్పించబడింది. ఆల్బేనియా ముఖ్యపట్టణమైన టిరానాను మార్షల్ టిటో సేనలు ఆక్రమించాయి. యుగోస్లావియా మధ్యభాగంనుండి, దక్షిణభాగం నుండి పారిపోజూస్తున్న జర్మన్లకు, అట్టి అవకాశం లేకుండా ముఖ్య రైలుమార్గాలను, టిటోసేనలు నరికివేశాయి.

ఈవిధంగా జర్మనీ అన్నివైపులా దెబ్బతింటోంది. ఈ అపజయాల ఫలితంగా జర్మనీలోకూడ సంక్షోభం హెచ్చింది. హిట్లరుపై అనేక వదంతులు వ్యాపిస్తున్నాయి. హిట్లరు చనిపోయాడని, బందీఅయ్యాడని, గొంతులో ఆపరేషన్ జరిగిందని, టోకియో పారిపోయాడనీ - ఇలా ఎన్నో వదంతులు వ్యాపించాయి. ఇందులో సత్యమున్నా లేకపోయినా, జర్మనీ పాలితవ్యంలో నానాటికీ నాజీవారి నాయకుల ప్రాబల్యం హెచ్చుతోంది. హిట్లరుతర్వాత హిమ్లరు నాయకుడయ్యాడు. అతను గృహాంతఃకలహాలను అణచివేసి కూడా, ఇన్నిదినాల నాజీవారి కాలావ్యక్తులైన హిమ్లరుయొక్క అధికారాలు హెచ్చయినంతమాత్రాన, నాజీలు తమసరిహద్దుపైన దూసుకొచ్చే మిత్రసైన్యాలను తీవ్రంగా నిరోధించనున్నారన్నమాట.

ఒకప్రక్క మిత్రసైన్యాలను తీవ్రంగా ఎదిరించడానికి ప్రయత్నిస్తున్నా, మరొకప్రక్క సంధిరాయబారాలకు జర్మనులు ప్రయత్నించడం మానలేదు. యూరప్‌లో బోల్షివిజం ప్రాబల్యం హెచ్చుతుందని భయపెట్టి, పశ్చిమదేశాలలోని అభివృద్ధినిరోధకుల సాయం పొందాలని నాజీలు యత్నిస్తున్నారు. అందుకు రోమన్ కాథలిక్ మతగురువుల ద్వారా ప్రయత్నిస్తున్నారు. కాథలిక్కుల పత్రికను బెర్లిన్‌లో ప్రకటించడానికి అనుమతి ఇచ్చారు. కాని జర్మనుల ఈ యెత్తులన్నీ అడియాసలుగానే మారవు. అభివృద్ధి నిరోధకుల ఆటలను గట్టించే, ప్రజాస్వామ్యశక్తులు ప్రతిదేశంలోనూ రోజురోజూ పెంపొందుతున్నాయి. అందుచే నాజీల వగటికలల కిక తావులేదు.

ఫిలిప్పైన్ దీవులలో తమ సేనలకు అదనంగా సహాయపడదామని ప్రయత్నించే, జపాను ప్రయత్నాలను అమెరికన్లు నాశనం చేస్తున్నారు. మారియానా ద్వీపావళిలోని సైపాన్ దీవినుంచి బయలుదేరిన అమెరికన్ బాంబర్లు టోకియోపై బాంబులవర్షం కురిపించాయి. ఈవిధంగా సముద్రి, ఆకాశ యుద్ధాలలో అమెరికన్లు చొరవతీసుకొంటుంటే, భూతలయుద్ధరంగంలో జపాన్ తీవ్రంగా కృషి చేస్తోంది. చైనాను రెండుభాగాలుగా చీల్చకల్గింది. మంచూరియా నుంచి హాంకాంగ్‌కు రహదారి ఏర్పరచుకోగల్గింది. దక్షిణచైనాలోని విమానకేంద్రాలిప్పుడు జపానువశం కావడంవల్ల, అమెరికావిమానాలు జపానుపై దెబ్బతీసే అవకాశాలు తగ్గిపోయాయి. అందుచేత చైనాపరిస్థితి చాల ప్రమాదకరంగా పరిణమించింది.

బర్మాలో, బర్మారోడ్డుకు కలిపే మరొక రోడ్డుపైనున్న "బామా" అనే కీలకస్థానంలో మిత్రసేనలు ప్రవేశించాయి. ఇది కొంతవరకు హర్షించదగినా, చీనాలో పరిస్థితులు పూర్తిగా మారనంతవరకు ఈ విజయాలవల్ల కలిగే ఫలితం తక్కువ.

— తుమ్మల వెంకటరామయ్య

(7వ పేజీ తరువాయి) కాంగ్రెసువాదులు - కమ్యూనిస్టులు ఇద్దరూ కలిసి ఏకైక కార్యక్రమంతో, ఏకైకసంస్థలో పని చేయాలి. ఆగస్టు పోరాటం విఫలమవడానికి కారణం కమ్యూనిస్టులు దానిలో పాల్గొనకపోవడంకాదు. ఈ దుర్బుద్ధిని కాంగ్రెసువాదులు మానుకోవాలి. అది విఫలమవడానికి కారణం, కార్యక్రమంలోని లోపమేనని గుర్తించాలి. యుద్ధానికి వ్యతిరేకంగా పనిచేసి స్వాతంత్ర్యం సంపాదిస్తామన్న కార్యక్రమంలోని లోపాన్ని ఇప్పటికైనా గుర్తించక, కమ్యూనిస్టులను దూషించి వారిని దూరంగ నెట్టడానికి ప్రయత్నించడం, మనస్వాతంత్ర్య పోరాటాన్ని ఇంకా వెనక్కినెట్టడమే. కమ్యూనిస్టులమీద ఉన్న ద్వేషం కడకు ఆంధ్రలో కాంగ్రెసు సభ్యత్వాన్నికూడ చేర్పించకుండా చేసింది. కాంగ్రెసు సభ్యత్వాన్ని చేర్పించడం ఎన్నికలకోసం కాదు. కాంగ్రెసు ఆశయమును తెలుసుకొని, కాంగ్రెసు కార్యక్రమంలో పనిచేయడానికి తయారయినవారిని ఒక సంఘటనలోకి తీసుకరావడమే సభ్యత్వాన్ని చేర్పించడంలో ఉద్దేశం. పైకి ఎన్ని సాకులు చెప్పినా, కాంగ్రెసు సభ్యత్వం చేర్పించకమానుకోవడం ఆంధ్రలో కాంగ్రెసును బలపర్చుతుందని ఎవరనగలరు?

5000 మంది సుశిక్షిత కమ్యూనిస్టుపార్టీ సభ్యులను, వారు నిర్మించిన రైతు, కూలీ, యువజన, విద్యార్థి, స్త్రీ ఉద్యమాలను కాంగ్రెసు స్వాతంత్ర్యోద్యమాన్నుండి దూరంచేయడం. ఆంధ్రప్రజల స్వాతంత్ర్యపోరాటాన్ని బలహీనపర్చుతుందో, లేదో ఒకపర్యాయం ప్రతి ఆంధ్రదేశభక్తుడు ఆలోచించుకొమ్మని కోరుతున్నాను. మేం వెళ్ళిన ప్రతిచోట శాంతంగా ప్రజలు స్వాతంత్ర్య సందేశాన్నిగూర్చి, కాంగ్రెసు - కమ్యూనిస్టు ఐక్యతనుగూర్చి ఓపికగా విని, "కాంగ్రెసు - కమ్యూనిస్టు ఐక్యత కావలెనురా" అని అభిప్రాయంతో తిరిగి వెళ్లారు. ప్రతి ఆంధ్రదేశభక్తుడు ఈ విషయాన్ని ఒక పర్యాయం ఆలోచించుకోవలసినదిగా కోరుతున్నాను. పెదపాడు, మండపేట ఊరేగింపులలో ప్రజాసామాన్యమంతా పాల్గొనడం కమ్యూనిస్టులమీద ప్రజలకున్న గౌరవాన్ని తెలియచేస్తుంది. దీనిని గూడ ఆంధ్రదేశభక్తులు ఒక పర్యాయం ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను. మనం ముందుకు పోవడానికి మార్గం ఆంధ్రలో కమ్యూనిస్టులను కాంగ్రెసునుండి వెలివేయడమా? లేక కలసి పనిచేయడమా? అని ఆలోచించుకోమని కోరుతున్నాను.

లీగ్ సభ్యత్వం, యు. పి. మునిసిపల్ ఎన్నికలు ఏమి తెలియజేస్తున్నాయి? కాంగ్రెసుమాదిరిగానే ముస్లింలీగ్ కూడా బ్రహ్మాండమైన ప్రజాసంస్థగా వృద్ధిచెందుతోంది. అత్యధికసంఖ్యాకులైన ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ముస్లిం ప్రజల సామ్రాజ్య వ్యతిరేక ఆశయాలను ప్రతిబింబిస్తోంది. ఇట్టి ముస్లింలీగ్‌తో కాంగ్రెసు చేయి-చేయి కలిపిననాడు మన జాతీయ పోరాటాన్ని నిరోధించగలవారెవరు?

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE